ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ॐ దయం ★ Telephone: 1343

చందారేట్లు

| | పోస్టు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| | ఉపపై | ఉపపై |
| ఒక మాసానికి | 2-65 | 2-75 |
| మూడు మాసాలకు | 7-75 | 8-00 |
| ఆరు మాసాలకు | 15-50 | 16-00 |
| సంవత్సరానికి | 31-00 | 32-00 |

మేనేజర్ సర్కులేషన్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రెసెస్ బ్లాకులు
ఆఫ్‌సెట్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

నంపుటి 5 :: సంచిక 163 | విజయవాడ, డిసెంబర్ 15, 1964 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

# "అణుశాస్త్ర విజ్ఞానంలో చైనాపై ఇండియాదే పైచేయి"

## ఈ విషయాన్ని చౌ ఎన్-లై స్వయంగా అంగీకరించినట్టు ప్రధాని శ్రీ శాస్త్రి వివరణ

### "రెడీమేడ్" సమాచారం ద్వారా పెకింగ్ యాటంబాంబును తయారుచేసినట్టు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

అణ్వస్త్రం ఉత్పత్తిపై నేడు తిరిగి లోకసభలో చర్చ వచ్చినది. ప్రశ్నోత్తరాల సందర్భంలో అణుశక్తి రంగంలో ఇండియా, చైనాల స్థోమతలపై సభ్యులు సమాచారం తెలియజేయ వలసినదిగా కోరారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించు కొనడంలో ఇండియా, చైనా కంటె వెనుకబడి లేదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పారు.

అణుశక్తి అభివృద్ధిలో తన దేశం ఇండియా కంటె 15 సంవత్సరాలు వెనుకబడి వున్నదని చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై కూడా అంగీకరించారని ప్రధాని ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ పేర్కొన్నారు.

అణ్వస్త్రం తయారు చేయడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనా "రెడీమేడ్" పద్ధతిలో సంపాదించినదని ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ లలిత్‌సేన్ తెలిపారు.

అణుశక్తి సాంకేతిక విజ్ఞానంలో ఇండియా సాధించినంత అభివృద్ధిని చైనా సాధించ లేదని ఆయన అన్నారు. "ఈ విషయంలో చైనా కంటె ఎంతో ముందు మనం వున్నామని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

ఇండియా అణ్వస్త్రాలను తయారు చేయాలని ఆకాంక్షించడం లేదని ప్రధాని పునరుద్ఘాటించారు.

చైనా అణ్వస్త్రం స్వభావం గురించి సయితం తెలుసుకొనకుండా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని గైకొన్నదా అని శ్రీ హేమ్ బారువా అడిగిన ప్రశ్నకు ప్రధాని జవాబు చెబుతూ "అణ్వస్త్రం స్వభావం అధిక వినాశకరమైనదా, లేక స్వల్పవినాశకరమైనదా లేక శక్తి అధికమా, తక్కువా, అన్నది ఏమైనా, వాస్తవం ఏమిటంటే అణ్వస్త్రం వినాశకర ఆయుధం" అని అన్నారు.

అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయకూడదని ప్రభుత్వం ఒక విధానంగా నిర్ణయంగైకొన్నదని అన్నారు.

చైనా అణ్వస్త్రం ప్రయోగంవల్ల కలిగిన రేడియో ధార్మికధూళిని పరిశోధించగా అణ్వస్త్రంలో వినియోగించిన యు-235 అని బయల్పడినట్టు శ్రీ లలిత్‌సేన్ తెలిపారు.

అణ్వస్త్రాల ఉత్పత్తిని చైనా అతి రహస్యంగా వుంచడం దృష్ట్యా చైనా అణ్వస్త్ర శక్తి స్థోమతలపై విశ్వసనీయంగా అంచనా వేయడం కష్టం అని అన్నారు.

ఇండియా అణ్వస్త్రాన్ని నిర్మించ సంకల్పించిన పక్షంలో యు-233 లేదా యు 235ను వినియోగించి అణస్త్రాన్ని తయారు చేయగలదని అయన మరొక ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

చైనా అణ్వస్త్రం ప్రయోగించిన పిదప అణుశక్తి రంగంలో ఇండియా శక్తి సామర్థ్యాలవిషయం సమీక్షించడం జరిగినదా, శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగంలో అభివృద్ధి సాధించడానికి అణుశక్తి సంఘం సత్వరచర్యలు గైకొంటున్నదా అని శ్రీ ఎన్. ఎన్. ద్వివేది ప్రశ్నించారు.

ప్రధాని: అవిధంగా చేస్తున్నాము.

శ్రీ ఏ. పి. జైన్ ప్రశ్నకు ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి జవాబు చెబుతూ, సాంకేతిక సమకూర్పాలు లభించడంపై చైనా పెద్ద ఎత్తున అణ్వస్త్రాల నిర్మాణం ఆధారపడి వుంటుందని అన్నారు. చైనాలో వున్న అవకాశాలపై ఇండియాకు సమగ్రమైన సమాచారం తెలియకపోవడం వల్ల, చైనా అధిక సంఖ్యలో అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయగలదని ఊహించడం కష్టం అని అన్నారు.

లోకంతీరు

"మళ్లీ బియ్యం, పప్పులు అవీ దొరక్క ఆకులూ, అలములూ మేస్తే మనకు కొమ్ములూ, తోకలూ రావు గదా?"

## పాకిస్తానీ మైనారిటీల మతాంతరీకరణ

### బలవంతంగా జరుగుతున్నందుకు లోకసభలో సభ్యుల తీవ్రనిరసన

### ఈ విషయమై తగు చర్యలు గైకొనగలమని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకవర్గాలవారిని బలవంతంగా ఇస్లాం మతంలోకి చేర్చుతున్నందుకు నేడు లోకసభలో పలువురు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాల స్థితిగతులు మెరుగు పడడానికి అన్ని రకాల రాజకీయ, రాజ్య వర్గాలు విఫలమైనందున ఈ సమస్యను బహుళ్యాయ సమితికి తీసుకుపోవాలని కొంతమంది సభ్యులు సూచించారు.

ఈ విషయాన్ని అంతర్జాతీయ సమస్యగా చేయడం సులభమైన పని కాదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పారు.

ఈ సమస్యను బహుళ్యాయ సమితికి విడిచిపెడితే సత్ఫలితాలు రాగలవని తాను భావించడం లేదని, ఏదైనప్పటికీ ఈ విషయాన్ని విమర్శించకుండా మతాంతరీకరణ బలవంతంగా జరగకుండా నిరోధించడానికి పాకిస్తాన్‌తో సంప్రతింపులు జరపడం ద్వారా సాధ్యమైనన్ని చర్యలు గైకొనడం సముచితమని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

పశ్చిమ పాకిస్తాన్ సుక్కూర్ జిల్లాలోని ఒక గ్రామంలో అరు వందలమంది హిందువులను ఇస్లాం మతంలోకి బలవంతంగా చేర్చినట్టు పత్రికలలో వచ్చిన వార్తను శ్రీ ప్రకాశవీర్ శాస్త్రి, మరి అయిదుగురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

బ్రిటిష్ ఇండియా విభజన జరిగినప్పటి నుంచి పశ్చిమ పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలను అక్కడి ప్రభుత్వం అనేక విధాలుగా నిర్బంధానికి గురిచేస్తూ, ఇస్లాం మతంలోకి బలవంతంగా చేర్చుకున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించినదా అని ఈ సభ్యుల ప్రశ్నించారు.

విదేశ వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ సమాధానమిస్తూ పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలను బలవంతంగా ఇస్లాం మతంలోకి మార్చివేస్తున్నట్టు అప్పుడప్పుడు వస్తున్న వార్తలను ప్రభుత్వం గమనిస్తున్నదని, అక్కడి మైనారిటీ వర్గాలను తీవ్రమైన నిర్బంధానికి గురిచేస్తున్నందువలనే బహుశ ఇండియాకు వలస వస్తున్న విషయం కూడా ప్రభుత్వానికి తెలుసునని చెప్పారు.

బలవంతంగా మతాంతరీకరణ జరపడం 1950 లో కుదుర్చుకున్న నెహ్రూ - లియాఖత్ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, అందువేత ఈ విషయాన్ని పాక్ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళగలమని అమె తెలిపారు.

## వెనుకబడిన జాతుల అభివృద్ధి కృషి

### లోకసభ సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమ పథకాలద్వారా సాధిస్తున్న పురోభివృద్ధిపట్ల లోకసభ సభ్యులు నేడు అసంతృప్తిని వ్యక్తపరచారు.

షెడ్యూల్ కులాలు, తెగల కమిషనర్ 1962-63 సంవత్సరానికి సమర్పించిన నివేదికపై నేడు కూడా జరిగిన చర్చ సందర్భంలో షెడ్యూల్ జాతుల వారికి కేటాయించిన నిధులకంటె ఎంతో తక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తున్నవని పేర్కొన్న అంశాన్ని గురించి అనేకమంది సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు.

వెనుకబడిన తరగతుల అభివృద్ధికి సమష్టి కృషి జరపాలని జనసంఘం సభ్యుడు శ్రీ కల్వాయి సూచించారు.

## సోవియెట్ యూనియన్‌లో సంస్కృత శిలా శాసనాలు

మాస్కో, డిసెంబర్ 14— సోవియెట్ మధ్య ఆసియన్ రిపబ్లిక్‌లలో పెద్దదైన ఉజ్బెకిస్తాన్‌లో గల ఒక గుహలో చారిత్రక ప్రాధాన్యంగల పెక్కు బౌద్ధ శిధిలాలను రష్యన్ పురాతత్వవేత్తలు కనుగొన్నారు.

భూగర్భంలోగల బౌద్ధ ఆరామాలలో ఈ శిధిలాలు కావచ్చాయి. వాటిలో సంస్కృత శిలాశాసనాలు కూడా వున్నాయి.

రష్యాలో సంస్కృత శిలా శాసనాలను కనుగొనడం ఇదే ప్రథమం.

సుమారు 1600 సిళ్ళ క్రితం అమూదార్య నదీతీరానగల రాతి గుహలో ఈ బౌద్ధ పీఠాన్ని శిల్పులు నిర్మించారు.

తాష్కెంట్ నుంచి టాస్ పంపిన సమాచారంలో ఇంకా దిగువ వివరాలు కలవు:

ప్రతి బౌద్ధ ఆరామానికి ఎత్తయిన కట్టడంతో ఒక సభామండపం వున్నది. ఆరామంలోపల ఆరాధనకు ఉపయోగించే పవిత్రస్థానం వున్నది. దాపుచుట్టూ పొడవైన, ఎత్తయిన పొరంగవు దారులుకలవు. వాటిని అర్చీలతో, గుహ ద్వారాలతో నిర్మించారు.

పురాతత్వ విదుషకు ఒక బౌద్ధ విగ్రహ శిథిలాలు దొరికాయి. అర్చలకింద కల్పించిన దేవతలను అభివర్ణించే చిత్రాలు అసంఖ్యాకమైన శిల్ప కళా ఖండాలపైన కనుగొనబడ్డాయి.

ఈ శిధిలాలలో అమూల్యమైన శిలా శాసనాలు, ఇవి రెండు రకాలు. స్థాతలపై వల్లని ఇండియన్ సిరాతో వ్రాసిన ప్రస్తుత వాక్యాలు మొదటి రకం. గోడలపై యాత్రికులు చెక్కిన శిలా శాసనాలు రెండవ రకం.

శిలా శాసనాలలో కొన్ని సంస్కృత బ్రాహ్మీ, తదితర లిపులలో రచించబడ్డాయి.

గ్రీక్ లిపిలో వ్రాసిన అపురూపమైన కవన రచనలనుకూడా రష్యన్ పురాతత్వ పరిశోధకులు కనుగొన్నారు.

నాగభూమి సమస్య:

## ప్రవాస నాయకుల ప్రతిపాదనలు

### శాంతి సంఘానికి నివేదించినట్టు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వెల్లడి

### చర్చలలో ఫిజో పాల్గొనే విషయం అప్రస్తుతమని వివరణ

కలకత్తా, డిసెంబర్ 14 —

నాగభూమి సమస్య పరిష్కారానికై నాగవిద్రోహ నాయకులు తమను కలసుకుని కొన్ని ప్రతిపాదనలు చేసినట్టు శాంతి సాధన సంఘం సభ్యుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

శాంతిచర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి ఉభయపక్షాలు (భారత ప్రభుత్వం - నాగవిద్రోహుల ప్రతినిధులు) అమోదయోగ్యమైన ప్రతిపాదనలను శాంతి సాధనసంఘం పరిశీలించగలదని చెప్పారు.

ప్రతిపాదనలు జరపడానికై తక్షణమే ఐయలుదేరి రావలసిందిగా భారత ప్రభుత్వం నుంచి వచ్చిన వర్తమానాన్ని పురస్కరించుకుని శ్రీ జయప్రకాశ్ నిన్న ఉదయం ఇక్కడి నుంచి విమానంలో ఐయలుదేరి ఢిల్లీ వెళ్ళిపోయేముందు పత్రికలవారితో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

ఢిల్లీలో జరిగే సమావేశంలో వివిధ "అభిప్రాయాలు" పరిశీలించబడగలవని. ఈ నెలాఖరులో తిరిగి ప్రారంభంకానున్న శాంతి చర్చలలో గైకొనదగు చర్యలను గురించి పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

నాగ విద్రోహ నాయకులు అందజేసిన కొన్ని ప్రతిపాదనలను కూడా ఢిల్లీ చర్చలలో పరిశీలించగలరని చెప్పారు.

శాంతి సాధన చర్చలలో ఏజో కూడా పాల్గొనాలన్న సూదనను గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ జయప్రకాశ్ సమాధానమిస్తూ, నాగవిద్రోహ నాయకులు ఇంతవరకు శాంతి సాధన సంఘానికి పంపిన సూదన చేయలేదని డెమొక్రాటిక్ పార్టీ నాయకులు (నాగరాష్ట్రంలో ప్రకటనం) మాత్రమే పై విధంగా సూచించారని చెప్పారు. ఈ డెమొక్రాటిక్ పార్టీ నాయకులు కూడా పై సూదనను తెలుపుకూ శాంతి సాధన సంఘానికి ఎట్టి లేఖనూ పంపలేదని ఆయన తెలియజేశారు.

శాంతి సాధన చర్చలకు ఏజో హాజరవడానికి అమోదించేదీ లేనిదీ "అసంబద్ధమైన సమస్య" అని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

### శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 —నాగభూమిలో లోగడ జరిగిన సంఘటనలపై దర్యాప్తు జరిపినందువల్ల ప్రవాసనాయకులతో ప్రస్తుతం జరపబడుతున్న సంభాషణలకు ఏ విధంగాన లోప్రదదని భారత ప్రభుత్వం అభిప్రాయపడినట్టు విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

నాగభూమిలో లోగడ జరిగిన సంఘటనలపై సమగ్రమైన దర్యాప్తు జరపడానికి "ఇండో-నాగ కమిషన్"ను నియమించాలని మైకేల్‌స్కాట్ చేసిన సూదనను శాంతిసాధన సంఘంలోని మిగతా ఇద్దరు సభ్యులు శ్రీ జయప్రకాశ్, (శ్రీ దాలిహాలు) అమోదించలేదని శ్రీ స్వర్ణసింగ్ తెలిపారు.

శ్రీ డి. సి. శర్మ చేసిన మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రవాసంలోని నాగ నాయకులతో ఈ నెలాఖరులో చర్చలు తిరిగి ప్రారంభం కాగలవని భావిస్తున్నారు.

నాగభూమి సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని ఇండియన్ యూనియన్‌లోనే సాధించుకొనడానికి కృషిచేయాలని నాగ ప్రవాస నాయకులతో స్నేహంగా తెలిపినట్టు ఆయన చెప్పారు.

మైకేల్‌స్కాట్ తనను ఇటీవల కలుసుకుని సంభాషించారని, అయితే ఆయన కొత్త సూదన లేవీ చేయలేదని ప్రధాని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

## అణ్వస్త్రాల సవాలుకు ఉపనిషత్తు జవాబు

### 22వ అంతర్జాతీయ భూగర్భ శాస్త్రవేత్తల మహాసభలో రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

"యురేనియం" ఖనిజం ద్వారా వచ్చిన సవాల్‌కు "ఉపనిషత్తులు" జవాబు సమకూర్చినట్టు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు పేర్కొన్నారు.

ఇక్కడ 22వ అంతర్జాతీయ భూగర్భ పరిశోధనమహాసభకు అయన ప్రారంభోత్సవం చేస్తూ, భూగర్భ శాస్త్రవేత్తల కృషిఫలితంగా లభించిన "యురేనియం" ద్వారా ఉత్పన్నించిన అణుశక్తిని మానవాళ్ళున్నతికి వినియోగించడమూ లేదా స్వీయ వినాశానికి వినియోగించడమూ అనే సమస్య నేడు ఎదురయినదని. ఈ రెండు విధానాలలో దేనో ఒక దానిని ఎంచుకోవాలని అన్నారు.

ఆదిమ యుగంలో భూమి పరిణామంపై తమ అభిప్రాయాలను కొంతసేపు విస్మరించవలసినదిగా అయన శాస్త్రవేత్తలను కోరి, ఒకానొక ఉపనిషత్తులో పేర్కొన్న అంశాన్ని పరిశీలించవలసినదిగా రాష్ట్రపతి సూచించారు.

జీవకోటి పరిణామంపై శాస్త్రవేత్తలు సిద్ధాంతీకరించినట్టే క్రీస్తుపూర్వం ఎనిమిదవ శతాబ్దంలో వ్రాయబడిన ఒక ఉపనిషత్తు జీవకోటి పరిణామాన్ని పేర్కొన్నదని అన్నారు.

ఈ ఉపనిషత్తు పరిణామక్రమాన్ని ఈ అయిదు దశలుగా పేర్కొన్నదని అన్నారు: అని అన్నమయం (జడత్వం), ప్రాణమయం (సజీవత్వం), మనోమయం (మానసికం), జ్ఞానమయం (మేధానంబంధమైనది), ఆనందమయం (ఆధ్యాత్మికం) అని అయన వివరించారు.

## చంద్రగ్రహణం

### 19 వ తేదీ ఉదయం 6-30 గంటలకు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15—ఈ నెల 19 వ తేదీ ఉదయం 6-29 గంటలకు పూర్తి చంద్రగ్రహణంరానున్నదని ఇక్కడి వాతావరణ పరిశోధన శాఖ కార్యాలయం వారు ప్రకటించారు.

గ్రహణం ప్రారంభ దృశ్యం తూర్పు భాగంలో వున్న అస్సామ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బీహార్, ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలోని తూర్పు ప్రాంతాలు. కేరళలో దక్షిణ ప్రాంతాలు మినహా దేశంలో మిగతా అన్నిచోట్ల కనబడుతుంది.

పూర్తి చంద్రగ్రహణం ప్రారంభం, ముగింపు దశలు మాత్రం ఇండియాలో ఏ ప్రాంతంలోను కనిపించవు.

గ్రహణం ఉదయం 6.29కి ప్రారంభమై ఉదయం 9-45 గంటలకు ముగుస్తుంది.

చంద్రగ్రహణ దృశ్యాన్ని హైదరాబాద్‌లో 19 వ తేదీ ఉదయం 6-40 గంటలకు చూడవచ్చు.

## సహకార సంఘాలపై పోలీసుల దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — 5 నుంచి సహకార సంఘాలపై చట్ట బద్ధమైన దర్యాప్తు, 2,562 సంఘాలపై పోలీసు దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని రాజ్యసభలో కేంద్ర సహకార శాఖ ఉపమంత్రి (శ్రీ బి. ఎస్. మూర్తి. శ్రీ ఎం. పి. భార్గవా అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ చెప్పారు.

"అణ్వాస్త్ర పోటీలో ఇండియా తల దూర్చబోదు"

### బొంబాయి సభలో పాటిల్, కామరాజ్‌ల పునరుద్ఘాటన

బొంబాయి, డిసెంబర్ 14 — చైనా ఇటీవల అణ్వస్త్రాన్ని ప్రయోగించినప్పటికి ఇండియా మాత్రం అణ్వాయుధ పోటీలో తల దూర్చబోదన్న భారత ప్రభుత్వం నిర్ణయాన్ని రైల్వే శాఖ మంత్రి శ్రీ. ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో పునరుద్ఘాటించారు.

ఇండియా యాటంబాంబులను నిర్మించదలచిన పక్షంలో చైనా పరీక్ష జరిపిన దానికంటే శక్తివంతమైన బాంబునే నిర్మించగలదని, కాని చైనా మంచి మనకు ప్రమాదం వున్నప్పటికి అణ్వాయుధ పోటీలో పాల్గొనదానికి భారత ప్రభుత్వం నిశ్చయించినదని అయన చెప్పారు.

యాటంబాంబును 18 మాసాల గడువులో నిర్మించగల శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంగల శాస్త్రజ్ఞులు మన దేశంలోనే కలరని అయన తెలిపారు.

అణుశక్తి అభివృద్ధి కృషిచేయడం ప్రారంభించిన అయిదారు దేశాలలో ఇండియా ఒకటని. కాని ఇండియాకు శాంతి సాధన ప్రధాన లక్ష్యంగా వున్నందువల్ల దేశంలో ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచే ఉద్దేశంతో అణుశక్తిని శాంతి ప్రయోజనాలకే వినియోగిస్తున్నదని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

ఇండియా గనుక అణ్వాయుధ పోటీలో ప్రవేశిస్తే దేశఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ మాట్లాడుతూ, అణ్వాయుధ పోటీకి మన దేశం దూరంగా వుండాలని, ప్రపంచంలో ఉద్రిక్తత పెచ్చుదాటికి తోడ్పడేదానిని మనం గైకొనరాదని చెప్పారు.

## శ్రీ బక్షీ ఘులాం విడుదల

### అనారోగ్య కారణాలపై

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — ఉదంపూర్ జైలులో నిర్బంధంలో వున్న కాశ్మీర్ మాజీ ప్రధాని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్‌ను నేటి ఉదయం విడుదల చేసినట్టు ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

శ్రీ బక్షీ కొద్ది రోజులపాటు ఉంగపూర్‌లోనే తన నివాస భవనంలో వుంటారు.

కడచిన సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి దేశ రక్షణ నిబంధనల క్రింద డిటెన్షన్‌లోవున్న కాశ్మీర్ మాజీప్రధానిని అనారోగ్య కారణాలపై వెంటనే విడుదల చేయవలసిందిగా కాశ్మీర్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

## కలకత్తాలో వెయ్యి కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్

### రానున్న రెండేళ్ళలో నెలకొల్పనున్నట్టు లోకసభలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

వచ్చే రెండేళ్ళలో వెయ్యి కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను సంపాదించి కలకత్తాలో నెలకొల్పడం జరుగుతుందని కేంద్రరేడియో, సమాచారశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో ప్రకటించారు.

ఉత్తర ప్రాంతంలోని అగ్నేయాసియాలో ఇండియాకు పొరుగనవున్న దేశాలకు ప్రసారాలు బాగా వినవచేటట్టు చేయడానికి వీటిని నెలకొల్పుతున్నట్టు అమె వివరించారు.

రూపాయలలో ఋణం మొత్తం వాపసు చెల్లింపుకు అంగీకరించే దేశాలనుంచి ఈ ట్రాన్స్‌మిటర్‌ను సంపాదించడం జరుగుతుందని అమె చెప్పారు.

ఉత్తరానవున్న టిబెట్, సిక్కిం, భూటాన్, అగ్నేయాసియాలోని బర్మా, థాయిలాండ్, మలేసియా, ఇండో-చైనాభాగాలలో ప్రసారాల నిమిత్తంగా వినవచేటట్టు చేయడానికై "షార్ట్ వేవ్" ట్రాన్స్‌మిటర్ అవసరమని నిపుణులు అభిప్రాయపడినందువల్ల "సూపర్ హైపవర్" ట్రాన్స్‌మిటర్ అవసరమని ఇప్పుడు భావించబడినట్టు అమె తెలియజేశారు.

ఇటువంటి ట్రాన్స్‌మిటర్ కోసం ప్రయత్నించదానికి గత అక్టోబర్‌లో నిర్ణయం తీసుకొన్నారని, కాని పార్లమెంటులోను, బయటకూడ దీని అవసరతను గురించి ఎక్కువగా పేర్కొనబడుతున్నందువల్ల ఈ విషయాన్ని పునరాలోచించ వలసిందిగా నిపుణులు కోరారని అమె చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఈ ప్రకటన చేసినపుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

250 కిలోవాట్ల శక్తిగల ట్రాన్స్‌మిటర్లు రెండు, పదకిలోవాట్ల శక్తిగల షార్ట్‌వేవ్ ట్రాన్స్‌మిటర్ ఒకటి సంపాదించాలని గత అక్టోబర్‌లో తీసుకొన్న నిర్ణయంలో మార్పు లేదని శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు.

ఈ మూడు ట్రాన్స్‌మిటర్లనుగతల అక్టోబర్‌లో అనుకొన్నట్టు జిల్లాలో నెలకొల్పడం జరుగుతుందని అమె చెప్పారు.

పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, సౌదీఅరేబియా, ఈశాన్య ఆఫ్రికా, చైనా, రష్యా, పెక్కు ఆఫ్రికన్ దేశాలకు మన ప్రసారాలు స్పష్టంగా విన పడడానికి ఈ ట్రాన్స్‌మిటర్లు తోడ్పడగలవని అమె వివరించారు.

## సౌరాష్ట్రంలో శీతల వాయువులు

### అయిదుగురి మృతి

రాజ్‌కోట, డిసెంబర్ 14— కడచిన నాలుగు రోజులుగా సౌరాష్ట్రంలో శీతల వాయువులు తీవ్రంగా వీస్తున్నవి. ఇంతవరకు అయిదుగురు శీతల వాయువులకు గురిఅయి మరణించారు.

ముగ్గురు మహువా పట్టణంలో ఇద్దరు జూనాగఢ్ జిల్లాలో మరణించారు. కడచిన రెండు రోజులలోను రాజ్‌కోటలో అయిదు డిగ్రీల సెంటిగ్రేడ్ మాత్రం వున్నది.

1964 డిసెంబర్ 15 మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మార్గశిర శుద్ధ ఏకాదశి
ఏకాదశి : రా॥ 8.44
అశ్విని : రా॥ 10.25
వర్జ్యం: రా॥ 8.15 నుంచి 9.58 వరకు
1964 డిసెంబర్ 16 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మార్గశిర శుద్ధ ద్వాదశి
ద్వాదశి : రా॥ 6.17
భరణి : రా॥ 8.37
వర్జ్యం: ఉ॥ 7.26 నుంచి 8.56 వరకు

# ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

## మరొక ప్రమాదం

బ్రిటిష్ గయానాలో ఒక కొత్త ప్రమాదం తలయెత్తుతున్నది. ప్రస్తుతానికిది రాజకీయ సంక్షోభంగానే వుంది. కాని, ముందు ముందు అది భిన్నజాతుల మధ్య అంతర్యుద్ధ రూపం ధరించదనే హామీ లేదు.

ఇటీవల బ్రిటిష్ గయానాలో జరిగిన ఎన్నికలలో పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ మొత్తం 53 స్థానాలలోను 24 స్థానాలు మాత్రమే సంపాదించగలిగింది. ఈ పార్టీకి ప్రధాని చెడ్డీ జగన్ నాయకుడు. ప్రధానంగా భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్టీ కడచిన పన్నెండేళ్ళుగా ఎన్నికలలో విజయం సాధిస్తున్నది. ఈసారి అది కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి కావలసిన మెజారిటీని సంపాదించలేకపోయింది. నీగ్రోలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పీపుల్స్ నేషనల్ కాంగ్రెసుకు 22 స్థానాలు మాత్రమే వచ్చినప్పటికి, శ్వేతజాతీయుల ప్రాబల్యంతో ఏడు స్థానాలను సంపాదించిన యునైటెడ్ ఫోర్సు పార్టీతో కలిసి అది ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి తన సంసిద్ధతను తెలియజేసింది.

అయితే, డాక్టర్ జగన్ ప్రధాని పదవికి రాజీనామా ఇవ్వడానికి నిరాకరించడంతో బ్రిటిష్ గయానాలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. బ్రిటిష్ ప్రభుత్వం, వేర్వేరు పార్టీల నాయకులు సామరస్యంతో వ్యవహరించి పక్షంలో ఈ సంక్షోభం జాతి కలహంగా రూపొందే ప్రమాదం వున్నది.

తమ పార్టీకి మొన్నటి ఎన్నికలలో సంభవించిన ఓటమికి కారణం ఎన్నికల పద్ధతిని మార్చివేయడమేనని డాక్టర్ జగన్ ఆరోపించారు. కడచిన పన్నెండేళ్ళుగా బ్రిటిష్ గయానాలో అమలులోవున్న ఎన్నికల పద్ధతిని కొన్ని నెలల క్రిందట బ్రిటన్ మార్చి "ప్రపోర్షనల్" పద్ధతిని ప్రవేశపెట్టింది. డాక్టర్ జగన్ కమ్యూనిస్టు అభిమాని అనే అనుమానంతో ఆయనను అధికారంనుంచి తొలగించడానికి బ్రిటన్ పన్నిన పన్నాగమే ఇది. దీని ఫలితంగా, బ్రిటిష్ గయానాలో భారతీయులే అధిక సంఖ్యాకులైనప్పటికి పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ మెజారిటీని సంపాదించలేకపోయింది.

ఈ పరిస్థితిలో గవర్నరు పీపుల్స్ నేషనల్ కాంగ్రెసు నాయకుడైన బర్న్ హామ్‌ను ప్రధానిగా నియమించదలచినట్లు ప్రకటించారు. డాక్టర్ జగన్‌ను బలాత్కారంగా తొలగించి, శ్వేతజాతీయుల తోడ్పాటుతో బర్న్ హామ్ నాయకత్వాన మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడం సాధ్యంకావచ్చుగాని, దానివల్ల బ్రిటిష్ గయానాలో రాజకీయ సమస్య మాత్రం పరిష్కారం కాదు. కొన్ని నెలల క్రిందట జరిగిన జాతి కలహాలు, రక్తపాతం మరింత ఉధృత రూపంలో పునరావృత్తం కావచ్చు.

ఏమైనా, బ్రిటిష్ గయానాలో ప్రధాన పక్షాలైన ప్రోగ్రెసివ్ పార్టీ, నేషనల్ కాంగ్రెసులమధ్య సఖ్యత ఏర్పడినా నాడుగాని అక్కడ రాజకీయ సుస్థిరత ఏర్పడే అవకాశం లేదు. ఈ పార్టీల నాయకులైన జగన్, బర్న్ హామ్ లిరువురూ మొన్న మొన్నటి వరకు కలసిమెలసి పనిచేసినవారే. ప్రభుత్వ విధానాలలో విభేదాల కారణంగా వారు విడిపోయారు. వారి విభేదాలను బ్రిటన్ స్వప్రయోజనాలకు వినియోగించుకొంటున్నది; రాజకీయ పరిస్థితు లనుకూలంగా లేవనే సాకుతో బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్య ప్రదానాన్ని వాయిదా వేస్తున్నది. తమ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడం కోసమైనా ఈ ఇరువురు నాయకులు తమ పార్టీలను ఒక త్రాటిపై నడిపించడం అవసరం.

## ఓటర్ల సాధక బాధకాలు

### స్వయంగా తెలుసుకొనగలనని శ్రీమతి విజయలక్ష్మి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—తాను లోకసభకు ఎన్నికైన పూల్పూర్ నియోజకవర్గం ప్రజల సాధక బాధకాలను తరచు తెలుసుకొనే నిమిత్తం ఆ నియోజకవర్గంలోని ఒక ఊరులో తన కోసం చిన్నపూరింటిని ఏర్పాటు చేసుకొనగలనని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ చెప్పారు.

తన గౌరవార్థం న్యూఢిల్లీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ దర్శన్‌సింగ్ ఏర్పాటు చేసిన విందు సందర్భంలో శ్రీమతి విజయలక్ష్మి పత్రికలవారితో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

"నేను తరచుగా పూరింటిలోనే నివసిస్తుంటాను. ప్రజల సమస్యలను స్వయంగా వారి నుంచే తెలుసుకుంటాను.

### "గవర్నర్ పదవికి వైదీకి భేదం లేదు"

చేయడానికి పనిలేకుండా పెద్ద భవనంలో బందిందబడే వ్యక్తి గవర్నర్ అని, ఈ పదవికి వైదీ స్థానానికి భేదం లేదని మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విలేకరులతో అన్నారు.

గవర్నర్ పదవి తనకు అంతగా రుచించలేదని కూడా ఆమె అన్నారు.

"ప్రతి రోజు మిమ్మల్ని చాలా మంది కలుసుకొనడం, సన్మానాలు చేయడం జరుగుతుంది కదా" అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆ మె సమాధానమిస్తూ "అదంతా గవర్నర్ గారి సతీమణికి సంబంధించిన వ్యవహారం. నాకు భార్యలేదు" అని చెప్పారు.

## ఉపాధ్యాయుల నియోజక వర్గాల రద్దు

### ప్రభుత్వం సుముఖంగా వున్నట్టు రాజ్యసభలో కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— రాష్ట్ర శాసన మండలులకు ఉపాధ్యాయుల నియోజకవర్గాలను రద్దు చేయాలనే అభిప్రాయానికి ప్రభుత్వం సుముఖంగ వున్నదని, ఉపాధ్యాయులు రాజకీయ పక్షాలుగ మారుతున్నందువల్ల ఈ అభిప్రాయం కలిగిందని శ్రీ ఎ.డి. మణి అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ.కె. సేన్ రాజ్యసభలో చెప్పారు.

పట్టభద్రుల నియోజకవర్గాలు వున్నవని, వాటిలో ఉపాధ్యాయులు పోటీ చేయవచ్చునని ఎన్నిక కావచ్చునని ఆయన అన్నారు.

## షేక్ అబ్దుల్లా హజ్ యాత్ర

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — తన తో పాటు హజ్ అయిదు సీట్లు మొగల్‌లైన్ నౌకలో రిజర్వు చేయవలసినదిగా షేక్ అబ్దుల్లా కాశ్మీర్ వాణిజ్య ప్రతినిధిద్వారా పోర్టుహజ్ కమిటీని కోరాడు.

హజ్ పుణ్యక్షేత్రయాత్రకు షేక్ అబ్దుల్లా అనుమతులు తీసుకొన్నారా అని అడిగిన ప్రశ్నకు లోకసభలో ఈ సమాధానం తెలిపారు.

# అపూర్వరీతిలో ఆత్మాహుతి

నేడు (డిసెంబర్ 15) అమరజీవి పొట్టి శ్రీరాములు 12 వ వర్ధంతి సందర్భంగా యావదాంధ్రదేశంలోను మృతవీరుల సంస్మరణ దినోత్సవంగా పరిగణించబడుతున్నది. ఈ సందర్భంలో ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—ఎడిటర్.]

శ్రీ తుర్లపాటి కుటుంబరావు

అది 1952 వ సంవత్సరం మేనెల అనుకుంటాను. పటమటలో జరిగిన ఒక సర్వోదయ సభకు హాజరైన ఒక వ్యక్తి అందరిని ఆకర్షించాడు.

నల్లగా, అంగవస్త్రంతో, నిరాడంబరత్వం, నిర్మాణ కార్యక్రమదీక్ష మూర్తీభవించినట్టున్న ఆ వ్యక్తి పటమటలో జరిగిన అ చిన్న సభలోని వారిని ఆకర్షించాడుగాని, ఆ సంవత్సరాంతానికి ఆయన యావత్ప్రపంచాన్నే ఆకర్షించగలడని, చరిత్రలోనే శాశ్వత స్థానం సంపాదించుకొనగలడని ఆ నాడెవ్వరూ ఊహించలేదు.

స్వరాష్ట్రం కోసం శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానంచేసి, నేటికి పన్నెండేళ్లు దిండివని, చరిత్రలో ఆయనతో పోల్చదగిన ఆత్మ త్యాగ ధనులను వ్రేళ్ళతో లెక్కపెడితే, కొన్ని వ్రేళ్లు మిగిలిపోతాయి.

బ్రిటిష్ దాస్య బందాల నుంచి తన స్వదేశానికి విముక్తి కలిగించడానికి జరిపు దేశభక్తుడు మాక్సిమ్ కోర దీక్ష వహించి, ఆ దీక్షలోనే శాశ్వతంగా కన్నుమూశాడు.

ఆ తర్వాత, రాజకీయ బైదీలపట్ల బ్రిటిష్ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా శ్రీ జతేంద్రనాథదాస్ (పంగీ)అనే దేశభక్తుడు 61 రోజులు నిరాహారదీక్ష వహించి, ఆత్మార్పణ చేశాడు, ఆయన ఆత్మత్యాగంతో బ్రిటిష్ ప్రభుత్వం కదిలింది. జైళ్ళలోని రాజకీయ బైదీలకు కొన్ని సౌకర్యాలు కల్పించింది.

ఇక స్వరాష్ట్రం కోసం ఆత్మాహుతి అయిన పొట్టి శ్రీరాములు జీవితం ఆదినుంచి త్యాగమయమే.

ఏ మద్రాసులో ఆయన శాశ్వతంగా కన్నుమూశారో, ఆ మద్రాసులోనే 1901లో ఆయన జన్మించారు. పదేళ్ళ వయస్సులోనే ఆ పసివాడిలో ఆధ్యాత్మిక దృష్టి అలవడింది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుండేవాడు. వేదాంత గ్రంథాలను పఠిస్తూ వుండేవాడు.

### శానిటరీ ఇంజనీర్

20 ఏళ్ళు వచ్చేసరికి, శ్రీరాములు శానిటరీ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణుడు కావడం, బొంబాయిలో జి. ఐ. పి. రైల్వేలో నెలకు 250 రూపాయల వేతనంపై ఉద్యోగం లభించడం జరిగింది. వివాహమై అయిదారేళ్ళు గడిచాయో, లేదో ఆయనకు భార్యావియోగం కలిగింది. దానితో, బాల్యంలోనే పాడుకున్న ఆధ్యాత్మిక దృష్టి ఆయనలో మరింత బలపడింది.

ఇంతలో గాంధీజీ పిలుపు విని, శ్రీరాములు స్వాతంత్ర్యోద్యమంలో దుమికారు. సబర్మతీ ఆశ్రమంలో గాంధీజీకి అంతేవాసి అయినాడు. ఆయన నిరాడంబరత్వం, నిజాయితీ, సేవాపరాయణత్వం గాంధీజీని వయితం ఆకర్షించినవి.

గాంధీజీ ఆశీస్సులతో సబర్మతీనుంచి తిరిగి వచ్చి, స్వస్థలమైన నెల్లూరు జిల్లాలో నిర్మాణ కార్యక్రమంలో ఆయన నిమగ్నుడైనాడు.

అస్పృశ్యతా నివారణ హరిజనులను పెడుతున్న యిబ్బందులు ఆయనను కలచివేసినవి. హరిజనులకు నెల్లూరులోని ఒక దేవాలయంలో ప్రవేశం కల్పించాలని 23 రోజులపాటు నిరాహారదీక్ష పూని, ఆయన తన లక్ష్యాన్ని సాధించి, గాంధీజీ ప్రశంసను పొందారు.

స్వాతంత్ర్య సంసిద్ధికి సిద్ధపడకూడా హరిజనుల పరిస్థితిలో మార్పురాకపోవడం పట్ల ఆయన ఆవేదన చెంది, హరిజనోద్ధరణ పట్ల ప్రభుత్వం ఇతోధిక శ్రద్ధ వహించాలని కోరుతూ 1948 లో ఆయన తిరిగి 29 రోజుల పాటు ప్రాయోపవేశ దీక్ష వహించారు.ఆయన దీక్ష ఫలితంగా మద్రాసు ప్రభుత్వం కదిలింది; ప్రతి నెలలోను ఒక రోజు "హరిజన దినోత్సవం" గా పరిగణించి, ఆరోజును హరిజనోద్ధరణ కార్యక్రమానికి అధికారులు వినియోగించాలని అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రామస్వామిరెడ్డియార్ ఉత్తరువు చేశారు. ఈ విధంగా తాను తుదిసారిగా చైకొనబోయే ఆత్మార్పణ దీక్షకు ముందుగానే ఆయన శిక్షణ పొందారు.

స్వరాజ్యం వచ్చిన అయిదేళ్ళకు కూడా స్వరాష్ట్రం రాకపోవడం ఆయనకు ఆవేదన కలిగించింది. ఇందుకు ఆంధ్రనాయకుల అనైక్యతే కారణమని ఆయన గ్రహించి, నాయకులలో సమైక్యసాధనే రాష్ట్రావతరణకు మార్గాన్ని సుగమం చేయగలదని భావించారు.

### ప్రాయోపవేశం

ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించగలమని ఇండియా ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ప్రకటన చేయాలని. ఆంధ్రనాయకులు సమైక్యం కావాలని, మద్రాసును చీఫ్ కమిషనర్ రాష్ట్రం చేయాలని కోరుతూ శ్రీ శ్రీరాములు 1952 అక్టోబర్ 19 వ తేదీన నిరశనదీక్ష ప్రారంభించారు. తన దీక్షకు మద్రాసులో విశ్రీ బులుసు సాంబమూర్తిగారి గృహాన్ని ఆయన ఎన్నుకొన్నారు.

45 రోజులవరకు ఆయన దీక్ష గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఎందువల్లనంటే, చీటికి, మాటికి అయినదానికి, కానిదానికి నిరాహారదీక్షలు వహించడం, పదిరోజులుకాగానే ఆ బాధకు తట్టుకోలేక ఏ నాయకుని హామీనో, ఏమంత్రి వాగ్దానాన్నో పురస్కరించుకుని దీక్షను విరమించడం ఇటీవల మన దేశంలో పరిపాటి అయిపోయింది. అందువల్ల, ఇది కూడా అలాటిదేనని చాలామంది భావించారు.

కాని-1952 డిసెంబర్, 5, 6 తేదీలలో శ్రీరాములుగారి పరిస్థితి విషమించింది. అక్కడితో దేశం కదిలింది. ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించి, శ్రీరాములను కాపాడాలని కోరుతూ కేంద్రానికి కుప్ప తెప్పలుగా టెలిగ్రాములు వెళ్ళాయి. కాని, ఢిల్లీ పెద్దలు పెడచెవిని పెట్టారు.

తుదకు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను "పరిశీలించగల"మని ప్రధాని నెహ్రూ డిసెంబర్ అరవ తేదీన శ్రీరాములు గారికి తెలియజేశారు. కాని వందిగ్గంగా వున్న ఈ ప్రకటన శ్రీరాములు గారికి వచ్చలేదు. ఆంధ్రరాష్ట్రాన్ని పలానా తేదీలోగా నిర్మించగలమని నిర్ద్వంద్వంగా, అవందిగ్గంగా ప్రకటించాలని, అప్పుడే తాను దీక్ష విరమణ చేయగలనని ఆయన పట్టుబట్టారు. కాని కేంద్రం వినలేదు.

ఆయన పరిస్థితి క్రమంగా క్షీణిస్తున్నది. ఒక్క క్షణం గడచిన కొద్దీ ఆయన మృత్యుదేవతకు సన్నిహితు డౌతున్నారు. శరీరంలోని అణువణువు ఆ కఠోర నిరాహారదీక్షాగ్నిలో దహించుకు పోతున్నది. అప్పుడు విరమించినా, ఆయన జీవించ వచ్చునని ఎంద రెందరో ఆయనకు హామీ నిచ్చారు.

కాని, ఆ వజ్రసంకల్పుడు వట్టి వాగ్దానాలను విశ్వసించలేకపోయారు. తన ఆత్మార్పణతోనే ఆంధ్రరాష్ట్రం లభించగలదని భావించారు.

ఇంతలో అతికష్టంమీద డిసెంబర్ 15 వ తేదీ రానే వచ్చింది. ఆంధ్ర రాష్ట్రం కోసం, ఆంధ్ర నాయకుల సమైక్యం కోసం కలవరిస్తూ ఆ మహనీయుడు ఆ రోజు అర్ధరాత్రి దాటిన తరువాత అమరజీవి అయినారు.

ఈ వార్త యావదాంధ్రదేశాన్ని కుదిపివేసింది. అంతవరకు నిద్రాణమైవున్న ఆంధ్ర జాతి ఒకసారి మేల్కొంది. ఒళ్ళు విరుచుకొని, కళ్లెర్రజేసి, హుంకరించింది. "ఆంధ్రరాష్ట్రం కావా"లని పిడికిలి బిగించింది. ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించడానికి నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన సమస్యల పరిశీలనకై రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంఛూను నియమిస్తున్నామని డిసెంబర్ 19 వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

1953 అక్టోబర్ 1 వ తేదీన ఆంధ్ర రాష్ట్రం అవతరించినా, అది 1956 నవంబర్ 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌గా అవతారం దాల్చినా, ఇదంతా పొట్టి శ్రీరాములు పెట్టిన భిక్షే. ఆయన ఆత్మ బలిదానం ఫలితంగా ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో ఆసెంబ్లీ మంగిట ఆయన విగ్రహాన్ని ఇంతవరకు మనం నెలకొల్పుకొనలేక పోవడం శోచనీయం, శ్రీరాములే కనక బెంగాలులోనో, మహారాష్ట్రలోనో జన్మించివుంటే, ఆయనకు ఎంతగా వీరపూజ జరిగి వుండేదో! మొత్తం భారతదేశంలోనే భాషా రాష్ట్రాల ఉద్యమానికి ఊతనిచ్చిన ఆయన త్యాగవిరతికి ఎంతగా బ్రహ్మరథం పట్టి వుండేవారో!

# మొత్తం రాష్ట్రానికి ఒకే కో-ఆపరేటివ్ యూనియన్

### హైదరాబాద్ సంస్థ అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 14— హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్ నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణకు కొన్ని రక్షణలతో మొత్తం రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ యూనియన్ పేరిట ఒకే సహకార సంస్థవుండాలని నిశ్చయించింది.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమగ్రమైన చట్టంకింద రాజమండ్రిలోని ఆంధ్ర కో-ఆపరేటివ్ యూనియన్, హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఏకీకరణ సాధనకై సహకార సంఘాల రిజిస్ట్రార్ రూపొందించిన పథకాన్ని ప్రత్యేక సమావేశంలో ఇనరల్‌బాడీ చర్చించింది.

ఆంధ్ర, తెలంగాణా కమిటీలు ఒకే యూనియన్‌గా ఏర్పాటుకావాలని సూచిస్తూ సహకార సంఘాల రిజిస్ట్రార్ జారీచేసిన నోటీసు సమీక్షించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇండియా రివల్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ భోలిగిరే డిసెంబర్ 13 వ తేదీన మాట్లాడుతూ, దేశంలోని వివిధ ప్రాంతాలలో మూడు లక్షల మంది పార్టీ వలంటీర్లు సత్యాగ్రహంలో పాల్గొనగలరని చెప్పినట్లు నాగపూరు వార్త.

# బక్షీ ఘులామ్ మహమ్మద్‌కు తీవ్రంగా అస్వస్థత

## విడుదలకు కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం: ఉత్తమ చికిత్సకు అధికారులచే ఏర్పాట్లు

జమ్మూ, డిసెంబర్ 14— కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ ఘులామ్ మహమ్మద్‌ను అనారోగ్య కారణాలరీత్యా వెంటనే విడుదల చేయడానికి కాశ్మీర్ ప్రభుత్వం నిశ్చయించింది.

బక్షీఘులామ్ మహమ్మద్‌కు ఊపిరితిత్తులు పక్రమంగా పనిచేయనందున, ఉదరంలో లోగడవున్న వ్యాధులు తిరగబెట్టినందున ఆయనను విడుదల చేయడానికి నిశ్చయించినట్లు ప్రభుత్వం నిన్న ఇక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

బక్షీని ఇండియా రక్షణచట్టం నిబంధనల క్రింద గత సెప్టెంబర్ 22 వ తేదీన అరెస్టు చేశారు.

ఆయన ప్రస్తుతం ఉధంపూర్ జైలులో వున్నారు. బక్షీ ఆరోగ్యాన్ని పరీక్షించడానికి ఢిల్లీలో ప్రఖ్యాత హృద్రోగ చికిత్సకుడు డాక్టర్ ఎన్. రాయ్ ఉధంపూర్ వెళ్ళారు.

బక్షీ ఆరోగ్యం సంతృప్తికరంగా కోలుకొంటున్నదని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయనను పరీక్షించిన వైద్యులు చెప్పారు.

బక్షీ ఆరోగ్యం త్వరలో కుదుటపడాలని కోరుతూ కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎమ్. సాదిక్ బక్షీఘులామ్ మహమ్మద్‌కు ఢిల్లీనుంచి తంతి పంపారు.

బక్షీని వెంటనే విడుదల చేయవలసిందిగా జైలు అధికారులకు ఉత్తర్వులు పంపినట్లు పత్రికాప్రకటనలో తెలియజేశారు.

ఉధంపూర్ ఇక్కడకు 41 మైళ్ళదూరంలో వున్నది.

ఉధంపూర్‌లోని తారానివాస్ భవనంలో వుండవలసిందిగా శ్రీ సాదిక్ బక్షీని కోరాడు.

# భారత రాజ్యాంగంలోని 370 వ ఆర్టికల్

## రద్దుచేయాలని కాశ్మీర్ రాష్ట్ర జనసంఘం విజ్ఞప్తి

జమ్మూ, డిసెంబర్ 14— జమ్మూ, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలుగజేస్తున్న భారత రాజ్యాంగంలోని 370 వ ఆర్టికల్‌ను తొలగించని పక్షంలో కాశ్మీర్ రాజ్యాంగం ప్రకటిని బహిరంగంగా దహనం చేయగలమని రాష్ట్ర జనసంఘం నిన్న ఇక్కడ జరిపిన బహిరంగ సభలో ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

భారత రిపబ్లిక్ దినోత్సవమైన జనవరి 26 వ తేదీ నాటికి రాజ్యాంగంలోని 370 వ ఆర్టికల్‌ను రద్దుచేయాలని ఈ సభలో విజ్ఞప్తి చేశారు.

ఈ కోర్కెను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికై నిన్న నగరంలో పూర్తి హర్తాళ్ జరుపబడింది. జనసంఘం కార్యకర్తలు నిన్న శాంతియుతంగా పెద్ద ప్రదర్శన జరిపారు.

విజయవాడ, డిసెంబర్ 14 — ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్య నిర్వహణ సమితి సమావేశం 18 వ తేదీ సాయంత్రం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లో గల తెలుగుదేశం ప్రెస్ కార్యాలయంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం తెలియజేశారు.

# శ్రీనగర్‌కు తపాలా సర్వీసు రద్దు

### మంచువల్ల రాకపోకలకు అవరోధం ఏర్పడిన కారణంగా

శ్రీనగర్, డిసెంబర్ 14 — శ్రీనగర్ జమ్మూ-న్యూఢిల్లీ మార్గంలో విమానం సర్వీసు రద్దుఅయినందువల్ల శ్రీనగర్‌కు నిన్నటి నుంచి రోజులుగా తపాలా సర్వీసుకూడ రద్దు అయింది. ఉత్తరాది వార్తాపత్రికలు అందడంలేదు.

ఈ లోయలో చలి విపరీతంగా వుంది.

నగరంలో పెక్కు ప్రాంతాలలో కుళాయిలలో నీరు గడ్డకట్టుకు పోయి నీటి కొరత ఏర్పడింది. టెలిఫోన్, ఎలక్ట్రిక్ తీగలు తెగిపోయాయి.

నగరంలోను పరిసర ప్రాంతాలలో వాహనాల రాకపోకలు ఇంకా పునరుద్ధరింపబడలేదు.

దట్టమైన మంచుతో కప్పబడివున్న రహదార్లను సుగమం చేయడానికి సైనికులు, కాశ్మీర్ సాయుధపోలీసులు, వందలాది కార్మికులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

కొన్నిప్రాంతాలలో మంచు ఎనిమిది అడుగుల వరకు వున్నట్టు వార్తలు చేరినవి.

# శ్రీ నార్ల వెంకటేశ్వరరావు

### మరొక రెండువారాలపాటు ఢిల్లీ ఆసుపత్రిలో చికిత్స పొందాలని డాక్టర్ల సలహా

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— కడచిన పదిరోజులుగా ఇర్విన్ హాస్పిటల్ అనుపత్రిలో చికిత్స పొందుతున్న "ఆంధ్రజ్యోతి" ఎడిటర్, పార్లమెంటు సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మరొక రెండువారాలపాటు ఆసుపత్రిలో వైద్యచికిత్స పొందవలసినదిగా డాక్టర్లుసలహా నిచ్చారు.

ఆయన సంతృప్తికరంగా కోలుకొంటున్నారు.

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్, కేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ ఆసుపత్రికి వచ్చి శ్రీ నార్ల ఆరోగ్యం గురించి పరామర్శించి, త్వరలో స్వస్థత చేకూరాలనే ఆకాంక్షను వ్యక్తపరచారు.

ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ ఆసుపత్రికి ఇంతవరకు మూడు పర్యాయాలువచ్చి, శ్రీ నార్ల ఆరోగ్యం గురించి ఎప్పటి కప్పుడు తెలుసుకుంటున్నారు.

సహస్రా నియోజక వర్గం నుంచి లోకసభ సీటుకు ఉపఎన్నిక సందర్భంలో డిసెంబర్ 18 వ తేదీన ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని తెలియవచ్చింది.

# "కేరళలో ఎన్నికలు వాయిదావేసే ప్రశ్న లేదు"

## —లోకసభలో మంత్రి శ్రీ సేన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

కేరళలో జరగనున్న ఎన్నికలను వాయిదా వేసే ప్రశ్న లేదని నేడు లోకసభలో న్యాయ శాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ ప్రకటించారు.

శ్రీ కె. అనంద నంబియార్ (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన "కాల్ అటెన్షన్" నోటీసుకు మంత్రి శ్రీ సేన్ సమాధానమిస్తూ, రాష్ట్ర శాసన సభలకు మధ్యంతరపు ఎన్నికలు జరిపే పద్ధతిని రద్దుచేసే ప్రతిపాదన గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు కొన్ని పత్రికలు ప్రకటించాయని, అయితే అట్టి ప్రతిపాదన ప్రభుత్వం ముందు లేకపోవడమేకాక మధ్యంతరపు ఎన్నికలను వాయిదా వేయడం లేదా రద్దు చేయడం ప్రభుత్వం ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.

అందుచేత కేరళలో జరగనున్న ఎన్నికలను వాయిదావేసే ప్రశ్న లేదని ఆయన తెలియజేశారు.

కేరళలో ప్రెసిడెంట్ పరిపాలన ప్రవేశపెడుతూ రాజ్యాంగంలోని 356 వ సూత్రం కింద రాష్ట్రపతి జారీచేసిన ప్రకటనను ఆమోదిస్తూ సభవారు అంగీకరించిన తీర్మానానికి గల అరు నెలల గడువు 1965 మార్చి 22 వ తేదీతో పూర్తి అవుతుందని చెబుతూ, ఆ తేదీలోపల కేరళలో ఎన్నికలు నిర్వహించి, కొత్త శాసన సభ పనిచేయడానికి అవకాశాన్ని కల్పించగలరని భావించవచ్చునా? అని శ్రీ నంబియార్ ప్రశ్నించారు.

ఈ విషయంలో పక్షానికి ఎట్టి సందేహం అక్కరలేదని, శాసనానికి అనుగుణంగా ఎన్నికలు జరుగుతాయని మంత్రి శ్రీ సేన్ బదులు చెప్పారు.

తన ప్రశ్నకు సూటి సమాధానమివ్వాలని శ్రీ నంబియార్ కోరారు.

కేరళలో ప్రెసిడెంట్ పరిపాలనను పొడిగిస్తూ వచ్చే మార్చి 22 వ తేదీలోగా సభను ముందు తీర్మానాన్ని పెట్టమన్నారా? అని ఆయన అడిగారు.

తన ప్రశ్నకు సూటి సమాధాన మివ్వని పక్షంలో కేరళలో ఎన్నికలు వాయిదా వేసే ప్రతిపాదన కలదన్న వార్తల వల్ల ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి కొనసాగగలదని ఆయన అన్నారు.

దానికి సమాధాన మివ్వనందున స్పీకర్ అజెండాలోని మరొక అంశంపైకి తన దృష్టిని మరల్చారు.

రాజ్యసభలో కూడా ఇదే విధమైన ప్రకటన చేశారు.

### రాజ్యసభలో వివరణ

కేరళలో ఇటీవల రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మధ్యంతరపు ఎన్నికల వాయిదాపై చేసిన ప్రకటన బాధ్యతాన్ని నేడు రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి, శ్రీ ఎ. బి. వాజ్‌పాయి ప్రశ్నించారు.

కేరళలో జరగవున్న ఎన్నికలను వాయిదా వేయబోరని న్యాయ శాఖ ఉప మంత్రి శ్రీ జగన్నాథరావు స్పష్టంగా ప్రకటించిన తర్వాత ప్రతిపక్ష సభ్యులు ఈ ప్రశ్నను గురించి ప్రస్తావించారు.

మంత్రులు స్వేచ్ఛగా అభిప్రాయాలను ప్రకటించడానికి అనుమతినిచ్చారా లేక కేరళలో శ్రీ పాటిల్ చేసినట్టి వివాదాస్పదమైన ప్రకటనను చేయబోయే ముందు ప్రభుత్వామతిని పొందవలసి వున్నదా అని శ్రీ మణి ప్రశ్నించారు.

మంత్రులలో ఎవరైనా అట్టి ప్రకటన చేసినారన్న విషయం తనకు తెలియదని, మంత్రులలో ఎవ్వరికైనా అట్టి అభిప్రాయం వుంటే ఆయననే ప్రశ్న అడగవచ్చునని శ్రీ జగన్నాథరావు చెప్పారు.

మంత్రివర్గం ఒక నిర్ణయాన్ని తీసికొనకుండానే ప్రభుత్వ విధానంపై మంత్రులు ప్రకటనలుచేయడంపార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి దోహదమిస్తుందా అని, సమష్టి బాధ్యత ప్రాతిపదికపై ప్రభుత్వం పనిచేయడానికి శోభనగలదా అని శ్రీ వాజ్‌పాయి అభ్యంతరాన్ని తెలిపారు.

అట్టి ప్రకటన చేసినందుకు పంజాబీషీ తెలుపవలసిందిగా శ్రీ పాటిల్‌ను కోరినారా అని కూడా ఆయన అడిగారు.

అంతట సభాధ్యక్షుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ జోక్యం కలిగించుకొని, సభ్యులు ఉదహరిస్తున్న ప్రకటనను మంత్రి వర్గం ఆమోదం పేకుండా చేయడం జరిగిందా అని న్యాయశాఖ ఉపమంత్రి

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

# "సమష్టి కుటుంబ వ్యవస్థ మహోన్నతమైనది"

ప్రాచీన సాంప్రదాయానికి, సంస్కృతికి నిలయమైన భారతీయ జీవన వ్యవస్థలో సమష్టి కుటుంబ వ్యవస్థ పునాదిరాయివంటిది. సమష్టి కుటుంబం అంటేనే ఒక విధమైన గౌరవ భావం ఎదుటి వారిలో కలుగుతుంది. కాని నేడా వ్యవస్థ కాలగర్భంలో జీర్ణించుకుపోగా నూటికి ముప్పాతికవంతు వ్యష్టి కుటుంబాలు కనబడుతుంటే ఎక్కడో చెదురుగా సమష్టి కుటుంబాలు కానవస్తున్నాయి.

సమష్టి కుటుంబం అనగా విభిన్న మనస్తత్వాల కూడలి. కుటుంబంలో వ్యక్తుల అభిప్రాయాలలో మానవ సహజమైన వైరుధ్యం ఉండవచ్చు. ఒక్క తల్లి కన్న సంతానంలోనే నలుగురూ నాలుగు రకాలుగా నడిచే ఈ రోజులలో భిన్న మార్గాలనుంచి వచ్చి ఒకచోట చేరిన వారందరి మనసులు కలవాలంటే కష్టమే.

కాని ఈ భిన్న మనస్తత్వాల నన్నింటినీ జోడించి సంసార శకటాన్ని నడిపించి ఏకత్వాన్ని సాధించగల సమర్థుడు కావాలి. అతడు చిన్నవాడు కావచ్చు. పెద్దవాడు కావచ్చు. కాని అతనిలో గాని, కుటుంబ

శ్రీమతి

వాసిరెడ్డి
స్వతంత్రభారతి

వ్యక్తులలో గాని స్వార్థచింతన గాని. సంకుచిత తత్వం గాని వున్నాడు సమష్టి వ్యవస్థ చెప్పలేంటుంది.

నాకు తెలిసిన ఒక కుటుంబం వుంగతి. ఒకనాడు కూలిచేసుకుని బ్రతికిన ఆ కుటుంబం నేడు సంపన్నకుటుంబం ఈనాటి వారి కలిమికి కారణం సమష్టి వ్యవస్థ. కుటుంబంలో భిన్న మన స్తత్వాలే కాదు. భిన్న వృత్తులు గాని, ఉద్యోగాలు గాని ఉండవచ్చును. ఒకడు ఉద్యోగస్తుడు, ఒకడు వ్యవసాయదారుడు కావచ్చు. మరొకడు ఆటివాడు కావచ్చు. వారిలో హెచ్చు తగ్గు భావం లేనంత కాలం సమష్టి తత్వం దెబ్బతినదు. చెప్పుడు మాటలు పనే అడవారు కుటుంబాలు చీలిపోవడానికి త్వరగా సహాయపడతారు. కాని వారిలో కూడ ఏకత్వం కావాలి.

సమష్టి తత్వం ఒక్క కుటుంబం వరకే పరిమితంకాదు. దేశపరంగా కూడా సమష్టి తత్వం లాభసాటిది. ఒక రైతు పది ఎకరాలను సాగుచేయలేనివాడు కూడ పదిమంది కలసి వంద ఎకరాలను సాగుచేయవచ్చు.

రవి అస్తమించని సామ్రాజ్యాన్ని స్థాపించిన బ్రిటిషు వారిని ఇండియా నుంచి వెళ్ళగొట్టడానికిగాని, అర్ధశతాబ్ది క్రిందట వరకు పేరు తెలియని రష్యా నేడు అగ్ర రాజ్యమవడానికి కారణం సమైక్య సాధన.

అందువలన దేశపరంగా గాని, కుటుంబపరంగాగాని, ఆర్థికంగా, సామాజికంగా, నైతికంగా మహోన్నతమైన భావాల్ని కలిగించే సమష్టి వ్యవస్థ మహోన్నతమైనది.

## "సమష్టి కుటుంబమే ఉత్తమమైనది"

భారతావనిలో అనాదినుంచి మన పూర్వీకులు సమష్టి కుటుంబాలలో ఉంటూవచ్చారు. వాడు ఎంతో ఓర్పు, నేర్పు, బక్కతతో వ్యవహరించేవారు. కాని నేటి యువకులు, యువతులు, నాల్గు కుటుంబాలు కలిసి, మెలసి ఉండుటకు ఏ మాత్రం ఇష్టపడరు. దీనికంతకు నేటి నాగరికతే కారణమనుకుంటాను. కాలానుగుణంగా నడచుకోడానికి మన పెద్దవారు ఒప్పుకోరు. కొన్ని కొన్ని సందర్భాలలో ఇరువురూ మూర్ఖత్వం పోతుంటారు. వారిలో కూడా కొంత మార్పు వచ్చిందనే చెప్పాలి. పల్లె ప్రాంతాలలోనైనా నూటికి నాల్గు అయినా సమష్టికుటుంబాలు కనిపించడం అరుదైనవి. ఒక్క కొడుకువున్న తల్లిదండ్రులు కూడా కోడలు కాపురానికి వచ్చిన మరుసటిరోజే ఆ కుటుంబం కాస్తా రెండు భాగాలవ్వవలసినదే! ఆర్థిక స్థితి దృష్ట్యా మంచిదే అనికోవచ్చు.

కాని సమష్టి కుటుంబాలనేవి ఆ కుటుంబ మనుషుల మనస్తత్వాలమీదే ఆధారపడి వుంది. అత్తా - కోడళ్ళమధ్య తగవులు మామూలే! పూర్వపు రోజులలో అత్తలు ఆడపడచులు పెట్టేబాధలు ఎన్నిటినో సహించి తమ భర్తలకుకూడా ఓర్పుకోసేవారు అనాటి కోడళ్ళు. ఇప్పుడవేమీ కుదరడంలేదు. చదువుకొన్న వారైతే పెళ్లిఅయిన మరుసటిరోజే ప్రయాణం కడతారు.

ఇక అన్నదమ్ముల విషయం. కొన్ని కుటుంబాలలో చిన్నప్రాయంలోనే స్వల్ప విషయాల దగ్గర తగవులాడుకొని పెద్దవారయ్యాక కూడ అవే మనసులో వుంచుకొని మాటలాడు కొనకపోగా ఏదో ఒకటి ప్రతిరోజు ఇంట్లో రభస చేస్తూ వుంటారు. చిన్నతనంలోనే తెలిసి, తెలియక తగవులు పెద్దవారయ్యాకకూడ అలా వుంటున్నారంటే ఎంతో దుస్సహం. వారిని కలిసి వుండేలా చేయకపోవుట తల్లిదండ్రులలోపమేనేమో! ఈ లాంటివారు సమష్టి కుటుంబంలో ఉండే బదులు వేర్వేరుగా ఉండడం మంచిది. తల్లిదండ్రులను సుఖపెట్టిన వారవుతారు కూడ. వీరికి వ్యష్టి కుటుంబాలే శ్రేయస్కరం.

ఒక్కొక్క సమష్టి కుటుంబంలో తండ్రి కొడుకులు, అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు, తోడికోడళ్లు ఎంతో పద్ధతగా, సరదాగా, సంతోషంగా ఉంటారు. సహృదయులైన ఆ కుటుంబం చూచేవారికి నందనవనంలా వుంటుంది. అందరూ కలసి క్రమశిక్షణతో ఎవరి పనులు వారు చేస్తూవుంటే, అవసరతలు వచ్చిన వాటంతటవే సమకూటాయి. వ్యష్టి కుటుంబాలు చాల కష్టంతో కూడుకున్నవే. అంతా సక్రమంగా ఉన్నన్నాళ్ళే! ఆపదలో ఒకరి కొకరు అడుకొనేది అప్పుడే గదా? సార్థమయినంత వరకు అందరు ఏకత్రాటి మీద నిలవగలిగితేనే ఆ కుటుంబం నిత్యకళ్యాణము పచ్చతోరణంగా పాడిపంటలతో కాంతి నిలయమౌతుంది.

— బొందలపాటి పాప

## "సమష్టి కుటుంబమే అన్నివిధాలా లాభం"

సమష్టి కుటుంబంలో నుండుటవలన అనేకమైన లాభములు కనబడుతున్నవి. సమష్టి కుటుంబంలో పెద్ద అన్నగారుగాని పెద్ద తండ్రిగారుకాని కుటుంబ యజమానిగా వ్యవహరిస్తారు. అప్పుడు ఆ కుటుంబంలో వారంతా ఆ యింటి యజమాని పట్ల భయభక్తులతో మెలగుటకు అలవాటు పడతారు. అంతేకాక సమష్టి కుటుంబం మొత్తంపై అప్పు చేయుటవలన కొన్ని పెట్టుబడులు తగ్గిపోడపు కూడ ఏర్పడుతుంది కుటుంబములో మునలివారు, చితకలువులు, అనాథలు, అంగవైకల్యం కలవారు, వ్యాధిపీడితులు ఉండవచ్చు. అలాంటప్పుడు సమష్టి కుటుంబముగా నున్నప్పుడు ఇలాంటి వారికి జీవనోపాధి కలుగుతుంది.

కుటుంబంలోవున్న వారంతా ఒకేచోట వున్నప్పుడు పరస్పరానురాగం, సహకార భావం పెంపొందుతుంది. కొన్ని కుటుంబాలలో భారీ వ్యవసాయంగాని, వ్యాపారములుగాని ఉండవచ్చును. సమష్టిగావున్న భారీ వ్యవసాయంగాని, వ్యాపారంగాని ఎవ్వరికిని కష్టంలేకుండ సుఖంగా జరిగిపోతుంది. ఇన్ని విధములైన లాభములు సమష్టి కుటుంబంవలన కనబడుటచే మన దేశంలో చాలా కాలం క్రిందట నుంచి సమష్టి కుటుంబములు స్థిరపడివున్నవి.

ఇప్పుడు ఒక కుటుంబంలో వున్నవారు ఎవరివ్యక్తి స్వాతంత్రం కోసంవారి వ్యష్టి జీవితం గడిపిన ఆ కుటుంబంలో కంటే అక్కచెల్లెండ్ర పెళ్ళిళ్లు, వారికంటె చిన్న తమ్ములు, అక్కచెల్లెళ్ళ చదువులు, బాగోగులు ఎవరు చూస్తారు? సమష్టిగా వున్నప్పుడు ఇలాంటి వాటికి ఆటంకం కలుగదు. సమష్టి కుటుంబంలో ఎవ్వరికి కష్టం కలిగిన వారి కష్టమును గాని సుఖమునుగాని పంచుకొనుటకై భాగస్వాములుంటారు. వ్యష్టి కుటుంబంలో అలాంటి అవకాశములు లేవు. భార్యమాటలే వేదవాక్కుగ నమ్మి వ్యష్టి జీవితమును ప్రారంభించినచో అక్కర సమయాలలో ఒకరిని చేయిజాచి అడగవలసినదే. ఉమ్మడిగా వున్న అలాంటి దెబ్బకు అడుకొనగలరు. అందువల్ల అన్నివిధాలా సమష్టి కుటుంబమే వర్ధనీయము. కాబట్టి ప్రతి ఒక్కరు పర్వశక్తుల ప్రయత్నించి సమష్టి జీవితమును గడుపుటమంచిది.

—ఎస్. రమణ

## "జాతికి మూలస్థంభాలు"

భారత దేశం సమష్టి కుటుంబాలతో విలసిల్లే పరిస్థితులు పోయినవి. ఒకనాడు మనలో సమష్టి కుటుంబాలు వాటి మంచి చెడులను చర్చించే అవకాశమే లేనంతగా సమష్టి వ్యవస్థ వుండేది. కాని వర్తమాన భారతవని ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాలలో త్వరగా ముందుకు సాగిపోతున్న, ఈనాడు ప్రతి వ్యక్తి, ప్రతి సమస్యను ఆర్థిక సమస్యలతో తప్పనిసరిగా జోడించవలసి వస్తున్నది. కాని ప్రపంచంలో ధనం కంటె విలువైన వస్తువులు ఉన్నవి. వాటిని డబ్బుతో విలువ కట్టలేము అనే ఆలోచన చాలమందిలో సన్నగిల్లినది. ప్రేమానురాగాలు, వాత్సల్యం, ఉదారత్వం, అభిమానం వీటిని మనం నీవమైన ధనం అనే అద్దాలగుండా చూస్తు వాటి సహజత్వాన్ని పూర్తిగా కోల్పోతున్నాం.

ప్రతివ్యక్తి స్వేచ్ఛ సంతోషాలు ఆర్థికంగాను, రాజకీయంగాను లభించాలని కోవడంలో పొరపాటులేదు. వీటి అన్నిటియందు స్వేచ్ఛను కోరుతు ధార్యతలను విస్మరించడం చాల పొరపాటు. కావున ప్రతివ్యక్తి విధిగా స్వేచ్ఛను, ధార్యతను నెరవేర్చుకోవాలి. అప్పుడే సంఘంలో వ్యక్తి జీవితం సార్థక్యతను సాధిస్తుంది.

సమష్టి, వ్యష్టి కుటుంబాల గురించి ఆలోచించేటప్పుడు అనేకవిధంగా ఏర్పడినవి అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులు ఉద్యోగరీత్యా, వారి విద్యుక్త ధర్మ నిర్వహణార్థం వ్యష్టి కుటుంబాలుగా విడిపోయినప్పుడు, ఆ వ్యష్టి కుటుంబాలకు మొదటి సమష్టి కుటుంబానికి సంబంధాలు వున్నాయి. ఒక సమస్యకు వ్యక్తులు దూరంగా వున్నప్పటికి అందరి భావాలకు అనుగుణంగా మలుచుకుంటారు. ఒకరి మంచి చెడ్డలతో మరి ఒకరి సమష్టి సంబంధాలుంటాయి. ఇటువంటి విడిపోవుటను, వ్యష్టికుటుంబాలు అనేకంటె సమష్టి కుటుంబం శాశ్వతంగా చీలిపోయినట్టుగా భావించవచ్చును.

ఇక రెండవ రకమైన వ్యష్టికుటుంబాలు, తగాదాలవలన, లేదా తమ స్వార్థప్రయోజనాల దృష్టితో, సంకుచిత భావాలవలన, మారడం మనం చూస్తున్నాము. ఈ రకంగా ఏర్పడిన వ్యష్టికుటుంబాలకు వారి మొదటి సమష్టి కుటుంబానికి ఏవిధమైన సంబంధాలు ఉండవు. వారిపై వీరికిగాని వీరిపై వారికిగాని ప్రేమానురాగాలు, సహాయ సానుభూతులు లేకుండ పరస్పరం దూరంగా వుంటారు. ఈ విధంగా విడిపోయిన వారు ఆర్థికంగాను, ఆరోగ్యంగాను బాగా ఉన్నన్నాళ్ళు ఏ బాధరబందీ ఉండదు. అదృష్టం బాగాలేక అనారోగ్యం చేసినా, లేదా భార్యప్రసూతికి ఉన్నా, ఇంకా ఏవిధమైన అత్యవసర సమయములు వచ్చినా వారిని ప్రేమతో దగ్గరకు తీసేవారుండరు. ఎవరైనా స్నేహితులమీద ఆధారపడుదామనుకుంటే సమయానికి భారం వహించేవా రెంతమందుంటారు? తమ స్వార్థచింతతో విడిపోయిన వీరికి ఎవరు సహాయం చేయవలసి ఉంటుంది? వారే విచారించవలసి వస్తుంది.

ఒక కుటుంబంలోని సంగతి విచారిద్దాం. ఒక స్త్రీ తన భర్త మంచి ఉద్యోగంలో ఉండి సంపాదించే కాలంలో తన స్వార్థం వలన గాని, తన భర్త కష్టాన్జితమును ఎవరో కాజేస్తున్నారనే భావనలతో అత్త మామలతో, అడపడుచులతో తగాదాలు కల్పించి మొత్తానికి వేరే కుటుంబాన్ని సృష్టించినదనుకుందాము. భర్త మంచిగా ఉన్నన్నాళ్ళు చాల బాగానే ఉంటుంది. ఒకవేళ భర్త అస్వస్థుడైన కాని, లేదా మరణించిన కాని ఆమె గతి ఏమి కావాలి? అత్తమామలు దరిచేరనీయరు. బావమరదులు నిరాదరణగా చూస్తారు. సంఘంలో నైతిక విలువ తగ్గిపోతుంది. దీనినిబట్టి వ్యష్టి కుటుంబాలలో గల వ్యక్తులకు కావలసినంత రక్షణ ఉన్నట్టుగా మనకు తోస్తుంది, కాని ఇదే సమష్టి కుటుంబాలలో చితకలువులకు, అభాగ్యులకు, అంగవైకల్యం మున్నవారికి తగిన రక్షణ వున్నది. వారికి ప్రత్యేకమైన స్థానాలు, విలువలు వారు సంఘంలో కల్పించుకొనగలుగుతారు. అందుకే సమష్టి కుటుంబాలు దేశ పురోగతికి మూలస్థంభాలుగా సామాజిక ఔన్నత్యానికి పట్టుకొమ్మలుగా అనాదినుంచి భావించబడుతున్నవి.

వ్యష్టి కుటుంబాల మూలమున మానవుల హృదయాలు చాల సంకుచిత మవుతాయి. స్వార్థానికి విలువ ఎక్కువ ఉంటుంది. దానం, ధర్మం, కరుణ మొదలయిన పదాల విలువ కరిగిపోతుంది. అంటే మనుషుల కొంత దిగజారిపోవలసి వుంటుంది.

— ఎం. భద్రాద్రిరామారావు



సంక్రాంతి ముగ్గు

—సుహాసిని, రాజమండ్రి.

## "వ్యష్టి కుటుంబాలే ఉత్తమమైనవి"

పూర్వం భారతదేశంలో సమష్టి కుటుంబాల వ్యవస్థ ప్రబలంగా ఉండేది. కాని ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు విడిపోతున్నాయి. రెక్కలు రాగానే ఎవరికి వారే యమునాతీరే. పెళ్ళిఅయి అవగానేవేరింటికాపురాలు పెడుతున్నారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి చూస్తే వ్యష్టి కుటుంబాలే ఉత్తమం అంటాను. ఒక వేళ సమష్టిగానే ఉందామనుకున్నా ఉండడం కష్టసాధ్యం. దీనికి కారణాలు కుటుంబ సభ్యులంతా ఒకేచోట వుండడం వలన వచ్చే కీచులాటలు, అత్తలు కోడళ్ళను రాచి రంపాన పెట్టడం వంటివే.

ప్రస్తుతం సమష్టి కుటుంబాలు చాల అరుదుగా ఉన్నవి. వ్యష్టి కుటుంబాలే ప్రబలంగా వున్నవి. సాంఘికంగా ఎన్నో మార్పులు జరుగుతున్నప్పుడు సమష్టి కుటుంబాల మార్పు కూడ జరిగి తీరవలసిందే. ఈ మార్పుల నంగీకరించి వాటినుంచి మనం మంచినే స్వీకరిద్దాం. ప్రతివిషయంలోనూ మంచీ చెడూ రెండూ వుంటవి. మనం మంచిని గ్రహించి చెడును వదిలివేస్తాం లేదా మంచికి మార్చడానికి ప్రయత్నిస్తాం, అలాగే ఈ విషయంలో కూడాను. వాటిని మనమంచికి అనుగుణంగా మలచుకుని జీవించడం ఉత్తమం. కాలాని కెదురీద బోవడం వృధాయేమరి!

ఉమ్మడి కుటుంబాలు విడిపోవడానికి ఆర్థిక పరిస్థితి కొంతవరకు కారణమనే చెప్పాలి మానవుడు ఆశజీవి. ఎవరి అభివృద్ధికి వారు పాటుపడడంలో తప్పేమీ లేదుగా! కాని ప్రస్తుతం వ్యవసాయంచేసేవారికన్నా ఉద్యోగాలు చేసేవారు చాల ఎక్కువ. ఉన్నత చదువుల నభ్యసించి పెద్ద హోదాలలో ఉండే వారి సంఖ్యకూడ ఎక్కువే. మరి ఉద్యోగం కెయ్యడంఅంటే ఉన్నపూరిలో అనేకాదు; ఎక్కడో ఏదో పూరిలో చెయ్యవలసి వస్తుంది, అప్పుడు వేరింటి కాపురం తప్పదు. అలాకాకుండా సమష్టి కుటుంబమే ధ్యేయంగా పెట్టుకుని అంతచదువూ చదివి మళ్ళీ వచ్చి వ్యవసాయం చెయ్యగలరా? వ్యవసాయం చేయకూడదనికాదు చిన్నవుటి నుంచి తన చదువేదోగా తనేదోగావుంటూ వుండే వాడిని హఠాత్తుగా నాగలి పట్టమంటే వారి స్థితి వర్ణనాతీతం.

వేరింటి కాపురాలవల్ల వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అపదారం జరుగుతుందనే అనిపిస్తుంది. అన్నిటితోపాటుగా కుటుంబ వ్యవస్థ కూడ మారడమే అన్నివిధాలా శ్రేయస్కరం. ఈ విధంగా మార్పుచెందితే అత్తలు కోడళ్ళను బుద్ధి చెప్పనక్కరలేదు. దూరంగా వుంటూ ఎవరి మర్యాదను వారు కాపాడుకుంటూ జీవించడంకంటే, సమష్టిగావుంటూ ఒకరిపై ఒకరు ఈర్ష్యాద్వేషాలతో జీవించడం ఎప్పటికీ హాయి కాదు.

ప్రస్తుతం సమష్టి కుటుంబాలు చాల అరుదుగా ఉన్నవి. వ్యష్టి కుటుంబాలే ప్రబలంగా వున్నవి. సాంఘికంగా ఎన్నో మార్పులు జరుగుతున్నప్పుడు సమష్టి కుటుంబాల మార్పు కూడ జరిగి తీరవలసిందే. ఈ మార్పుల నంగీకరించి వాటినుంచి మనం మంచినే స్వీకరిద్దాం. ప్రతివిషయంలోనూ మంచీ చెడూ రెండూ వుంటవి. మనం మంచిని గ్రహించి చెడును వదిలివేస్తాం లేదా మంచికి మార్చడానికి ప్రయత్నిస్తాం, అలాగే ఈ విషయంలో కూడాను. వాటిని మనమంచికి అనుగుణంగా మలచుకుని జీవించడం ఉత్తమం. కాలాని కెదురీద బోవడం వృధాయేమరి!

ఉమ్మడి కుటుంబాలు విడిపోవడానికి ఆర్థిక పరిస్థితి కొంతవరకు కారణమనే చెప్పాలి మానవుడు ఆశజీవి. ఎవరి అభివృద్ధికి వారు పాటుపడడంలో తప్పేమీ లేదుగా! కాని ప్రస్తుతం వ్యవసాయంచేసేవారికన్నా ఉద్యోగాలు చేసేవారు చాల ఎక్కువ. ఉన్నత చదువుల నభ్యసించి పెద్ద హోదాలలో ఉండే వారి సంఖ్యకూడ ఎక్కువే. మరి ఉద్యోగం కెయ్యడంఅంటే ఉన్నపూరిలో అనేకాదు; ఎక్కడో ఏదో పూరిలో చెయ్యవలసి వస్తుంది, అప్పుడు వేరింటి కాపురం తప్పదు. అలాకాకుండా సమష్టి కుటుంబమే ధ్యేయంగా పెట్టుకుని అంతచదువూ చదివి మళ్ళీ వచ్చి వ్యవసాయం చెయ్యగలరా? వ్యవసాయం చేయకూడదనికాదు చిన్నవుటి నుంచి తన చదువేదోగా తనేదోగావుంటూ వుండే వాడిని హఠాత్తుగా నాగలి పట్టమంటే వారి స్థితి వర్ణనాతీతం.

వేరింటి కాపురాలవల్ల వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అపదారం జరుగుతుందనే

(మిగతా 8వ పేజీలో)

కుమారి

కోగంటి విజయలక్ష్మి

వారేగాని రెండవ వృత్తికోసం ప్రాకులాడే వారు కాదు. కుటుంబంలోని అందరూ కష్టపడి అర్జించేవారు. అంతా కలసి మెలసి వుండేవారు. కష్టంవచ్చినా, సుఖంవచ్చినా ఒకరి నొకరు అనుకునేవారు. ఈ పద్ధతి చాలా ఉత్తమమైనదేనని చెప్పకతప్పదు, కాని ఇప్పుడు కాలం మారింది. దానితోపాటు మనం కూడా విధిగామారవలసిందే. ఇప్పుడు కులవృత్తులులేవు. వ్యవసాయమే ముఖ్యవృత్తిగా లేదు. పూర్వం ఏ కులానికావృత్తి అవి వుండేవి. ఇప్పుడు కులమతాలు లేవు. మానవులంతా ఒకటి. ఎవరైనాసరే ఏ వృత్తి అయినా చెయ్యవచ్చు. ప్రస్తుతం ప్రతివారు విద్యనభ్యసిస్తున్నారు. స్త్రీలు కూడా ఉన్నత విద్యల నభ్యసించి అనేక ప్రాపంచిక విషయాలు తెలుసుకుంటున్నారు. అత్తలు కోడళ్ళను రాచిరంపాన పెట్టే రోజులుపోయాయి "అత్తా వకింటి కోడలే" అని చెప్పే కోడళ్ళు వచ్చారు.

ఇన్ని విధాలుగా మార్పులు వచ్చిన మన దేశంలో కుటుంబ వ్యవస్థకూడ మారిపోయింది. అన్నిటితోపాటుగా కుటుంబ వ్యవస్థ కూడ మారడమే అన్నివిధాలా శ్రేయస్కరం. ఈ విధంగా మార్పుచెందితే అత్తలు కోడళ్ళను బుద్ధి చెప్పనక్కరలేదు. కోడళ్ళు రాచి రంపాన పెట్టనక్కరలేదు. దూరంగా వుంటూ ఎవరి మర్యాదను వారు కాపాడుకుంటూ జీవించడంకంటే, సమష్టిగావుంటూ ఒకరిపై ఒకరు ఈర్ష్యాద్వేషాలతో జీవించడం ఎప్పటికీ హాయి కాదు.

ప్రస్తుతం సమష్టి కుటుంబాలు చాల అరుదుగా ఉన్నవి. వ్యష్టి కుటుంబాలే ప్రబలంగా వున్నవి. సాంఘికంగా ఎన్నో మార్పులు జరుగుతున్నప్పుడు సమష్టి కుటుంబాల మార్పు కూడ జరిగి తీరవలసిందే. ఈ మార్పుల నంగీకరించి వాటినుంచి మనం మంచినే స్వీకరిద్దాం. ప్రతివిషయంలోనూ మంచీ చెడూ రెండూ వుంటవి. మనం మంచిని గ్రహించి చెడును వదిలివేస్తాం లేదా మంచికి మార్చడానికి ప్రయత్నిస్తాం, అలాగే ఈ విషయంలో కూడాను. వాటిని మనమంచికి అనుగుణంగా మలచుకుని జీవించడం ఉత్తమం. కాలాని కెదురీద బోవడం వృధాయేమరి!

— కోగంటి విజయలక్ష్మి



సంక్రాంతికి చుక్కల ముగ్గు

—సుహాసిని, రాజమండ్రి.

## "పేరింటి కాపురాలే అన్నివిధాలా శ్రేయస్కరం"

"దూరపు కొండలు మనపు" అన్న సామెత సాధారణంగా మనం ప్రతి వారి నోటినుంచి వింటూనే ఉంటాము. ఒకరి కొకరు దగ్గరగా వున్నప్పటికన్న దూరంగా ఉంటే వారిమధ్య అభిమానాలు, అపేక్షలు ఎక్కువవుతాయి, ఇదే ఒకచోట ఉన్నప్పుడు వారు భిన్నభిన్న దృక్పథాలు గలవారై ఉంటే కల్లోలాలు రేగుతాయవడంలో సందేహంలేదు

మన పెద్దలు అంటే తాతగారు, వారి తండ్రీ జీవించి ఉన్నకాలంలో చాలాచోట్ల సమష్టి కుటుంబాలే. అన్నదమ్ములు, తోడికోడళ్లు, వదినలు, ఆడపడుచులు అందరూ కలసి ఉండేవారు. ఇంటికి పెద్దయినవారెవరో నేర్పులో కుటుంబ వ్యవహారాలను నడుపుతూ వుండేవారు. ఆ కాలంలో ఇంటి

వి. రాజ్యలక్ష్మి

కోడళ్ళుకూడా చిన్నతనంనుంచి చక్కని క్రమశిక్షణలో పెరిగి, అత్తలవద్ద, ఆడపడుచులవద్ద అణిగి మణిగి ఉండేవారు. ఏమంటే అప్పటి స్త్రీలందరూ చాలావరకు "పెద్దబాలశిక్ష" పూర్తి చేసినవారే తప్ప ఈనాటి డిగ్రీవదువులు చదవలేదు. అందువల్ల వారికి స్వంత అభిప్రాయాలంటూ లేవు. వారు నేర్చుకున్నది కేవలం "సుమారీ శతకం"లోని పద్యాలు, పతివ్రతామతల్లుల పుణ్యచరిత్రలు. ఇప్పటి చదువులలాంటివికావు. ఈనాటి నాగరిక యువతి అత్తమామల పోరుకాని, ఆడపడుచుల పోరుకాని ఉండకూడదని, భర్తతోకలసి స్వగృహస్థుడంటూ ఏర్పరచుకొని ఆనందసీమల్లో విహరించాలని కలలుకంటుంది. పసిపిల్లలకుజోలపాడినపుడు కూడ "అత్తలేని కోడలుత్తమురాలు, కోడలు లేని అత్త గుణవంతురాలు" అని పాటపాడుతుంది. వివాహమైన మరునటిరోజు నుంచే వేరింటి కాపురం పెట్టమని భర్తను వేధిస్తుంది ఇల్లాలు.

అంతేకాదు. ఈ నాటి తల్లులకు, ఆ నాటి తల్లులకు లక్ష యోజనాల దూరం ఉంది. ఇది వరకు ఆడపిల్లలకు పెళ్ళిచేసినప్పుడు తల్లి తన బిడ్డను నలుగురున్నఇంట్లో, పదిమంది మధ్యపడవేసి తాను నిశ్చింతగా ఉండాలనుకొనేది. పట్నానికి సాగవడితేనే ప్రశాంతం వస్తుంది, అలాగే తనకుమార్తె అత్తవారింట్లో కష్టసుఖాలను భరించి ఉన్నవాడే భావిజీవితానికి పనికివచ్చే అనుభవాన్ని అర్జించుకుంటుంది అనిఅనుకుంటుంది. ఈనాడుఅలా కాదు. తనకుమార్తెను అత్తవోరు, ఆడపడుచు పోరు లేని కుటుంబంలో పడవేయాలనుకుంటుంది. ఇక ఆడపిల్ల నలుగురి మధ్యపడ్డాక ఆ గృహంలో కల్లోలం రేగక తప్పదు. కలియని మనస్సులతో అందరూ ఒకచోట ఉండి ఆశాంతికి లోనయ్యే కంటే, వారికి విజనంగా ఒకరిమీద వొకరికి అభిమానం ఉన్నట్టయితే దూరంగా ఉన్నంతలో ఆపేక్షలు చంపుకోవాలని ఎక్కడాలేదు, సమష్టి కుటుంబాలవల్ల వ్యక్తి స్వాతంత్ర్యం దెబ్బతింటున్నదనడంలో సందేహం లేదు. ప్రతికన్యకూడా తనగృహానికి, తనభర్త హృదయానికి రాణిఅయి వర్ధిల్లాలని అనుకుంటుంది. ఆలాగే ఈ విషయంలో అవి భగ్నమైనప్పుడు కర్కశ హృదయం కావడంలోను అసహజంలేదు. అంతే కాక కుటుంబ బాధ్యతలు తనకుతానే నిర్వహించుకోవడంవల్లఅందులోని కష్టనష్టాలు, బరువు బాధ్యతలు ఆకోడలికే అర్థమౌతాయి, లేనినాడు తన భర్తకు, పిల్లలకు కాకుండా అత్తగారేదో డబ్బు వెనకవేసుకుంటున్నదని, అది తన కూతుళ్ళకే చెందుతున్నదని, డబ్బు దూబరా చేస్తున్నదని ఆ కోడలు అనుకుంటుంది.

వేరింటి కాపురాలవల్ల కోడళ్ళకి ఇష్టమే. సంసారాలుచేసుకోవాలన్నముచ్చటితీరుతుంది. అందులోని బరువు బాధ్యతలూ వంటబడతాయి. అందువల్ల వేరింటి కాపురాలే శ్రేయస్కరం.

## వ్యష్టి కుటుంబాలే లాభం

పూర్వంనుంచి మన దేశంలో సమష్టి కుటుంబాలే సాంప్రదాయసిద్ధంగా వున్నమాట తెలిసిన విషయమే, కాని రాను రాను అవి సన్నగిల్లి పోతున్నాయి. వాటికి చాలా కారణాలు వున్నాయి. భార్య మాటవినే వేరు కాపురం పెట్టేవాడు కొందరు. పెత్తనం వలాయించాలి అనే ఉద్దేశంతో కొందరు అత్తా కోడళ్ళమధ్య, తోడికోడళ్ళమధ్య, అడబిడ్డల మధ్య అభిప్రాయ భేదాలవలన, తన భర్త సంపాదనతో కుటుంబమంతా గడుస్తున్నదనే ఉద్దేశంతో మిగిలినవారిని హీనంగా చూస్తూ వుండడం వల్లగాని, ఉత్తరోత్తర తన పిల్లల జీవనానికి ఏమి మిగలదనే ఉద్దేశంతోగాని, పిల్లల తగాదాలలో పెద్దవాళ్ళ జోక్యం కలిగించుకునడం వల్లగాని, తగాదాలుగామారివేరేకాపురాలకు దారితీస్తుంటాయి. సహజంగా తల్లిదండ్రులు పెద్దవారైన తరువాతకూడా వాళ్ళపెత్తనమే సాగాలనుకోవడం పొరపాటు. కడుపునిండా తిని "హరే రామ" అనుకుంటు కూర్చుంటే వారి పట్ల అందరికి గౌరవభావం కలుతుంది. ఆ విధంగా కాకుండా ఎప్పుడు సణుగుతుంటే ఎవరైన ఎంతకాలం సహిస్తారు. ఇటు తల్లిదండ్రులకు చెప్పలేక, అటు భార్యను ఏమీ అనలేక వాళ్ళమధ్య నలిగిపోయే భర్తలను మనం ఎంతమందిని చూడలేదు. వేరింటి కాపురమైతే ఈ బాధ లేమీ వుండవు.

ఎక్కడోదూరంగా వున్న కొడుకుఇంటికి వస్తే అతనిని బ్రహ్మరథం పడతారు. అదే కొడుకు ఇంటిదగ్గరవుంటే అంత ఆదరణ, అభిమానం వుండదు. ఒకే కుటుంబంలో వివిధ మనస్తత్వములు గలవారుండడం సహజం. సమష్టి కుటుంబాలలో ఎవరి ఇష్టమైన విధంగా వారు సంచరించుటకు వీలుపడదు. ఒకరు కష్టపడి సంపాదిస్తుంటె మిగిలినవారు సోమరిపోతులవలె కూర్చుని తినే అవకాశం సమష్టి కుటుంబాలలో ఎక్కువగా వుంటుంది. అలా కూర్చుని తింటే ఎంతకాలం ఆ సంసారం నిలవగలుగుతుంది. అదే వేరే కాపురమయినచో ఎవరికైఅధారపడవలసినపనిలేదు. వాళ్ళ కాళ్ళపై వాళ్లు నిలబడ గలుగుతారు. మన సంపాదనతో మనం బ్రతుకుతున్నామంటే మనకు చాల సంతోషంగా వుంటుంది. దేశంలో చాలమంది సోమరిపోతులవలె తిని కూర్చుంటున్నారు. కష్టపడి పనిచేసే వారు చాలా తక్కువ. మన దేశ శ్రేయస్సు ప్రజలపై ఆధారపడి వుంది. ప్రతివారు కష్టపడి పనిచేసినప్పుడే దేశంకూడా బాగుపడుతుంది. కాబట్టి ప్రతి వారు కష్టపడి పనిచేయ్యాలంటే వేరింటి కాపురాలలోనే నిలవుతుంది. వేరింటి కాపురంలో భర్తతో పాటు భార్యకూడా వుద్యోగంచేసి తన సంసారమును చక్కదిద్దుకోవచ్చు. ఇదే పుమ్మడి కుటుంబంలో అయిన స్త్రీ ఉద్యోగం చేయడానికి వీలుపడదు. స్త్రీ, పురుష భేదం లేకుండా ప్రతివాళ్ళు కష్టపడినచో మన దేశం రత్నగర్భగా మారుతుంది. వేరేకాపురాలు పెట్టినంత మాత్రానా తల్లిదండ్రులను విడనాడ నవసరంలేదు. తల్లిదండ్రులకు చేతనయినంత వరకు సహాయం చేయవచ్చు. వ్యష్టి కుటుంబాలపైనే మన దేశ శ్రేయస్సు ఆధారపడివుంది. వ్యష్టికుటుంబాలలోనే సుఖం, శాంతి ఎక్కువగా వున్నాయి వ్యష్టి కుటుంబాలవలన ప్రతివారు సంఘంలో గౌరవ మర్యాదలు సంపాదించగలరు.

— పొన్నూరు సత్యనారాయణ

## కర్నూలులో పబ్లిక్ హెల్త్, శానిటరీ ఎంప్లాయీస్ యూనియన్ స్థాపన

కర్నూలు, డిసెంబర్ 14— కర్నూలు జిల్లాలోగల పబ్లిక్ హెల్త్, శానిటరీ ఎంప్లాయీస్ అరవ శేడ

## కమ్యూనిస్టు పార్టీ ఏడవ మహాసభ ప్రారంభం

### వివిధ రాష్ట్రాల నుంచి 590 మంది ప్రతినిధులు హాజరు

బొంబాయి, డిసెంబర్ 13— భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాదవర్గం) ఏడవ మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది. 1961లో విజయవాడలో ఆరవ మహాసభ జరిగింది.

ఈ మహాసభకు వివిధ రాష్ట్ర శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 590 మంది ప్రతినిధులు అమెరికా, రష్యా, ఫ్రాన్సు, ఇటలీ, కెనడా, యుగోస్లావియా, ఇరాక్, అర్జెంటీనా, ఆస్ట్రేలియాలతో సహా 17 దేశాలనుంచి సౌహార్ద్ర ప్రతినిధి వర్గాలవారు హాజరు అయినారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఉన్న సిద్ధాంత విభేదాలను సమీక్షించి, వాటిపై తమ వైఖరిని స్పష్టంచేయనున్న దృష్ట్యా ఈ మహాసభకు గొప్ప ప్రాముఖ్యంవుంది.

ఇండియాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించికూడా వీరు చర్చిస్తారు.

అజెండాలో ప్రధానాంశం పార్టీ ముసాయిదా కార్యక్రమం. గడచిన పన్నెండు సంవత్సరాలుగా మొట్టమొదటిసారిగా వీరు దీన్నిగురించి చర్చించబోతున్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. జి. అధికారి పతాకాన్ని ఆవిష్కరించడంతో ఈ మహా సభ ప్రారంభమైనది. ఆయన ప్రతినిధులకు స్వాగతం చెబుతూ పోలిటిజం కోసం పోరాడుతున్న బలమైన పార్టీగా తమను మిత్రులు, శత్రువులు కూడా గుర్తించారని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలైనప్పటికి ప్రజల జీవనపరిస్థితులు మెరుగుపడలేదని, నిరుద్యోగసమస్య, ధరల పెరుగుదల, అవినీతి పెరిగినవని శ్రీ అధికారి విమర్శించాడు. ప్రస్తుతం దేశం ఎన్న డూ ఎరుగనటువంటి హారపంక్తిని ఎదుర్కొంటున్నదని చెప్పారు.

### "అలీన విధానం నిర్మాత శ్రీ నెహ్రూ"

పెక్కుమంది ప్రముఖుల మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

జవహర్‌లాల్ నెహ్రూ మృతికి సంతాప తీర్మానాన్ని శ్రీ టూపేష్‌గుప్తా ప్రవేశపెడుతూ ఆఫ్రో-ఆసియన్ ప్రజల సంఘీభావంవల్ల అయనకుగల అవంతల విశ్వాసాన్ని, శాంతి లిన్దు దేశాలతో మైత్రిని గుర్తుకు తెచ్చారు.

అలీనవిధాన నిర్మాతలలో పండిట్ నెహ్రూ ఒకరని అయన పేర్కొన్నారు.

ఈమహాసభ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కిచ్లు, డాక్టర్ బాలిగా, డాక్టర్ జయసూర్య, ప్రొఫెసర్ హాల్డెన్, శ్రీ అజయ్ ఘోష్ ప్రభృతుల మృతికికూడా సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేసింది.

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ ఐర్లాండ్, బెల్జియం, స్వీడన్, బ్రిటన్, దక్షిణాఫ్రికా, కెనడా, నార్వే, ఫిన్లాండ్, హాలాండ్, ఆస్ట్రియా, ఇరాక్, ఉరుగ్వే, రుమేనియా, దేశాల కమ్యూనిస్టు పార్టీలు సందేశాలు పంపినవి.

ఈ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ డాంగే ప్రసంగిస్తూ ఇన్నిదేశాలనుంచి సౌహార్ద్ర ప్రతినిధివర్గాలు హాజరుకావడం తమకు, కమ్యూనిస్టు పార్టీలో మరొక వర్గానికి మధ్యగల తేడాను స్పష్టంచేస్తున్నదని అన్నారు.

## కోస్తా జిల్లాలలో మిత్రాకమిటీ పర్యటన

### 10 వ తేదీ నుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 13—శ్రీ మిత్రా అధ్యక్షతన కేంద్రం ఏర్పాటు చేసిన వరద నిరోధక కమిటీ 20 వ తేదీ నుంచి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో వారం రోజులు పాటు పర్యటిస్తుంది.

ఈ కమిటీ ఢిల్లీనుంచి హైదరాబాద్ 20 వ తేదీన వచ్చి అ సాయంత్రానికి విజయవాడ వస్తారు. రాత్రి గుంటూరులో వుంటారు.

21 వ తేదీ దుగ్గిరాల, తెనాలిమీదుగా విశాఖపట్నం వారు సందర్శిస్తారు. తెనాలి బాపట్ల మురుగు కాల్వను పరిశీలిస్తారు. అ రాత్రి చీరాలలో వుంటారు.

22వ తేదీన వేటపాలెం రొంపేరు, పెరలి మురుగు కాల్వలు పరిశీలిస్తారు. అ సాయంకాలం చిలకలూరిపేట మీదుగా విజయవాడ వెడతారు.

23వ తేదీన బుడమేరు అనకట్ట స్థలం, మళ్ళింపు స్థలాలను సందర్శించి. తర్వాత పైలవరంవెళ్ళి అ రాత్రి లక్ష్మీపురం లాకు వద్ద వుంటారు.

24వ తేదీన వడవల్లి ఉప్పుటూరు చూసి, మొగల్రాజు మీదుగా నర్సాపురం వెడతారు. 25వ తేదీన ఎరకాల్వం, అమరులంక సందర్శిస్తారు.

26వ తేదీ దవళేశ్వరం అనకట్ట సందర్శించి, మధ్యదెల్లూవారి విజ్ఞాపనలను వింటారు. అక్కడనుండి విజ్జేశ్వరంవెళ్ళి రాత్రికి విజయవాడ చేరతారు.

27వ తేదీ విజయవాడలో స్థానికోద్యోగులతో చర్చలు జరిపి రాత్రికి హైదరాబాద్ తిరిగి వస్తారు. 28వ తేదీన హైదరాబాద్‌లో ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరిపి, 29వ తేదీ రాత్రికి ఢిల్లీ చేరుతారు.

## ముఖ్యమంత్రుల సభ: ఆహారం కంట్రోల్స్ కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితులదృష్ట్యా ఆహారం కంట్రోల్‌ను శాసనాలను సాధ్యమయినంత కట్టుదిట్టంగా అమలు జరపాలని నే డిక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం అంగీకరించింది.

శాంతి భద్రతల పరిరక్షణ, ఆహార శాసనాలు, కంట్రోలు ఉత్తర్వుల అమలును గురించి చర్చించే నిమిత్తం హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇటీవల రూపొందించిన అక్రమవిల్వల విరోధ చట్టం అక్రమ లాభార్జనను అరికట్టే శాసనంతో సహా ఆహార శాసనాలను కట్టుదిట్టంగా అమలు జరపాలని ఈ సమావేశంలో అంగీకరించారు.

దీనికి ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర ముఖ్య మంత్రులు తప్ప మిగిలిన వారంతా హాజరైనారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి రేపు జరిగే సభకు హాజరవుతారు. ఇతరరాష్ట్రాల తరపున అక్కడి మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఈ సమావేశంలో హోంమంత్రి శ్రీనందా ఆహారమంత్రిశ్రీసుబ్రహ్మణ్యం ప్రసంగించిన తర్వాత ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలలో పరిస్థితిని గురించి, ఆహారం శాసనాలు, కంట్రోల్స్ అమలుకు తాము తీసుకొన్న చర్యలను గురించి వివరించారు

పరిస్థితిని గురించి అందరూ అవగాహన చేసుకొనేటట్టు చేయడానికి ఈసమావేశం ఏర్పాటు చేసినట్టు శ్రీ నందా తెలియజేశారు.

ఈ అవగాహన పెంపొందడంవల్ల మన విధానాలను అత్యంత సమర్థంగా అ మలు జరపడానికి తోడ్పడుతుందని అయన చెప్పారు.

మొత్తం దేశాన్ని దృష్టిలో పెట్టుకొని ఆహార సమస్యను పరిశీలించవలసిందిగా అయన ముఖ్యమంత్రులను కోరారు.

ఆహారం శాసనాల అమలుకు తీసుకొనే ఏదర్య అయినా ప్రయోజనకరమై సత్ఫలితాల నివ్వాలని అయన చెప్పారు.

నేరస్థులను శిక్షించడంలో వాణిజ్య వర్గాల సహకారాన్ని పొందవలసిందిగా అయన సూచించారు.

ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, బియ్యం సప్లయి పరిస్థితిలో "ఒక మలుపు ఏర్పడు తున్నదని" ప్రస్తుత సీజనులో బియ్యం ఉత్పత్తి బాగా బాగున్నదని తెలిపారు.

## రాజ్యాంగంలోని 370 వ నిబంధన రద్దు సమస్య

### కాశ్మీర్ ప్రధాని అభిప్రాయం

జమ్మూ, డిసెంబర్ 13— కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి యిచ్చే రాజ్యాంగంలోని 370 వ నిబంధనను మార్చవచ్చుననే అభిప్రాయాన్నే కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ విన్న పత్రికలవారితో మాట్లాడుతూ సూచనప్రాయంగా తెలిపారు.

అయితే ఈవ్యవహారం భారత పార్లమెంటుకు సంబంధించినదని అయన అన్నారు.

కాశ్మీర్‌కు, భారతదేశానికి మధ్యవున్న అన్ని అడ్డు గోడలను నిర్మూలించాలనేదే తన అభిప్రాయం అని అయన పునరుద్ఘాటించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉదార విధానాలు ఫలితాలను ఇస్తున్నట్టు అయన చెప్పారు.

## పారిశ్రామిక సంస్థలలో చౌక దుకాణాలు

### నెలకొల్పడానికి వీలుగా త్వరలో లోకసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — మూడు వందలు అంతకు మించిన కార్మికులుగల పారిశ్రామిక సంస్థలలో చౌక దుకాణాలను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిల్లుకు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్రకార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు లోకసభలో చెప్పారు.

ఈ బిల్లులో వేతనాలను వస్తురూపంలో చెల్లించడానికి సంబంధించిన నిబంధనలు కూడా వుండగలవని శ్రీ వి. అర్. చక్రవర్తి ప్రశ్నకు అయన బదులు చెప్పారు.

ఈ చౌకదుకాణాల పథకం ఫలితంగా కార్మికులకు ఇస్తున్న కరువుభత్యం తగ్గదని మీరు హామీ నివ్వగలరా అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నించగా అట్టి హామీని ఇవ్వజాలమని శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పారు.

## ప్రెసిడెంట్ టిటోకు

బెల్‌గ్రేడ్, డిసెంబర్ 13— యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రెసిడెంట్ టిటో నేడు తిరిగి ఎన్నికైనారు.

## దేశంలో తంతి, తపాలా సౌకర్యాలు

### కేంద్ర మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — తంతి, తపాలా శాఖోద్యోగులు ప్రజలపట్ల మర్యాదతో వ్యవహరించాలని, సమర్థంగా పనిచేయాలని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి సత్యనారాయణ సిన్హా విజ్ఞప్తి చేశారు.

తంతి, తపాలాశాఖ వారోత్సవాల సందర్భంలో ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ మర్యాదగా ప్రవర్తించడానికి ఎట్టివ్యయం కాదని, అయితే దానివల్ల గొప్ప సత్ఫలితాలు చేకూరగలవని అయన ఉద్బోధించారు.

మర్యాదపూర్వకమైన ప్రవర్తన కేవలం ఒక వారానికిమాత్రమే పరిమితమైనది కాదని అయన అన్నారు.

తంతి, తపాలాశాఖ సాధించిన అభివృద్ధిని గురించి వివరిస్తూ స్వాతంత్ర్యంవచ్చిన తరువాత తపాలా కార్యాలయాల సంఖ్య 20 వేల నుంచి 92 వేలకు పెరిగినదని, టెలిఫోను ఎక్స్ఛేంజిల సంఖ్య 321 నుంచి రెండువేలకు పైగా పెరిగినదని శ్రీ సిన్హా తెలియజేశారు.

టెలిఫోను కనెక్షన్‌ల సంఖ్య లక్షనుంచి ఏడు లక్షల వరకు పెరిగినదని, తృతీయ ప్రణాళికాంతానికి వీటిసంఖ్య తొమ్మిదివేలు కావచ్చునని అనుకొంటున్నామని శ్రీ సత్యనారాయణసిన్హా తెలియజేశారు.

కొన్ని గ్రామీణ ప్రాంతాలలో తపాలా సౌకర్యాలు కల్పించడంవల్ల తంతి తపాలా శాఖకు దాదాపు కోటిరూపాయల మేరకు నష్టం వస్తున్నట్టు అయన తెలియజేశారు.

## డీన్‌రస్క్ పారిస్‌రాక

పారిస్, డిసెంబర్ 13— ప్రెసిడెంట్ డిగోల్‌తో చర్చలు జరిపే నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నే డిక్కడకు వచ్చారు. అయన మంగళవారం ఇక్కడ ప్రారంభంకానున్న నాటో రాజ్యాల మంత్రి మండలి సమావేశంలో కూడా పాల్గొంటారు.

నాటో రాజ్యాలకు పూర్తిభద్రత కల్పించాలన్నదే అమెరికా విధానమని అయన చెప్పారు.

## "శాంతియుత పరిస్థితిలోనే కమ్యూనిస్టు వ్యవస్థ నిర్మాణం సాధ్యం"

### —"ప్రావ్దా" వివరణ

మాస్కో, డిసెంబర్ 14 —

కమ్యూనిస్టు వ్యవస్థ నిర్మాణానికై సోవియెట్ ప్రజలు శాంతినే వాంఛిస్తున్నారని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' వక్కాణించింది.

ఈ పత్రిక నేడు సంపాదకీయ వ్యాసంలో పై విధంగా పేర్కొన్నట్టు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ పత్రిక ఇంకా ఇలా వివరించింది: "తమ జీవన పరిస్థితులను మెరుగుపరచుకొనడానికి, సోవియెట్ ప్రజలకు శాంతియుత పరిస్థితులు అవసరం.

"ప్రపంచయుద్ధాన్ని వివారించడానికి కమ్యూనిస్టు వ్యవస్థను నిర్మించడానికి శాంతియుత పరిస్థితులు ఏర్పడేటట్టు చేయడం సోవియెట్ విదేశాంగ విధానంలో ప్రధానాంశం.

"సోషలిస్టు దేశాలమధ్య బంధుత్వం బలపరచడం, విముక్తి ఉద్యమాలను బలపరచడం. ఆసియా, ఆఫ్రికా, లాటిన్, అమెరికాలలోని స్వతంత్ర దేశాలతో సహకారాన్ని పెంపొందించుకొనడం, శాంతిసాధనకు కృషిచేయడం. అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించడం. విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనం పెంపొందడానికి కృషిచేయడం . ఈ అంశాలు ప్రాతిపదికగాగల విదేశాంగ విధానాన్ని సోవియెట్ యూనియన్ అచ్చితంగా పాటిస్తూ అమలు జరుపుకున్నది.

"మాస్కోలో జరిగిన అణ్వాయుధ పరీక్షల పాక్షిక నిషేధఒప్పందం, అణ్వాయుధాలతో కూడిన రోదసినౌకలను అంతరిక్షంలోకి పంపడాన్ని నిషేధించే ఒప్పందాలు రెండూ, ప్రపంచ ప్రజల సహకారానికి, ప్రయోజనాలకుతోడ్పడుతున్నవి.

"ప్రధానమైన పెట్టుబడిదారి దేశాలతోసహా అన్ని దేశాలతోను రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో సంబంధాలను అభివృద్ధి పరచుకొనడానికి సోవియెట్ ప్రభుత్వం సిద్ధంగా వున్నది. ఈ విషయంపై ఆలోచించుకొనవలసినది పశ్చిమ రాజ్యాలే.

"అణ్వాయుధాల ఉత్పత్తికి నిషేధ వ్యయమవుతున్నది. ప్రపంచ శాంతి సాధనకు నిరాయుధీకరణే గ్యారంటీ ఇవ్వగలదు.

"నాటోకూటానికి సమష్టి అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను రష్యా పూర్తిగా వ్యతిరేకిస్తున్నది."

## అంబేకర్ భౌతిక కాయానికి అంత్యక్రియలు

బొంబాయి, డిసెంబర్ 13—నేటి ఉదయం ఇక్కడ హృద్రోగంవల్ల మరణించిన భారతీయ రిపబ్లికన్ యూనియన్ కాంగ్రెస్ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జి. డి. అంబేకర్ భౌతిక కాయానికి నేటి సాయంత్రం ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

శ్రీ అంబేకర్ భౌతిక కాయాన్ని స్మశాన వాటికకు తీసికొని వెడుతుండగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అతుల్యా ఘోష్ ప్రభృతులు శ్రద్ధాంజలి ఘటించారు.

## 102 కోట్ల మేరకు అనుబంధపు పద్దులు

### రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— 1964-65 సంవత్సరానికి 1,02 63 78,000 రూపాయల అనుబంధపు పద్దుల చెల్లింపుకు అనుమతించే అప్రోప్రియేషన్ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

దీనిపై జరిగిన చర్చకు కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ సమాధానమిస్తూ దేశంలో చక్కెరకొరతను గురించి ప్రస్తావించి, చక్కెర ఎగుమతికి 1962 ప్రభుత్వం ఒక ఒప్పందానికి కట్టుబడినట్టుతెలిపారు.

అయితే ఈ ఏడాది చెక్కెరకు కొరత ఏర్పడుతుందని అప్పుడు భావించడం జరగలేదని, ప్రభుత్వం ఇప్పుడు ఈ ఒప్పందాన్ని త్రోసిపుచ్చజాలదని, అయితే సాధ్యమైనంతవరకు ఎగుమతుల తగ్గింపుకు యత్నిస్తున్నదని వివరించారు.

చర్చసందర్భంలో శ్రీ దయాభాయ్ పటేల్ (స్వతంత్ర) మాట్లాడుతూ ప్రభుత్వం ఆహార వ్యవసాయ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితికి ప్రభుత్వ విధానమే కారణమని అయన అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు తోడ్పడగలమని తెలుపుతూ ఇజ్రాయిల్ నిపుణులు ఇచ్చిన అహ్వానాన్ని ఎందుకు త్రోసిపుచ్చడం జరిగిందని అయన ప్రశ్నించారు.

దున్నేవాడికి భూమి యిచ్చే విధానాన్ని అవలంబించడం ద్వారా తైవాన్ వ్యవసాయోత్పత్తిని పెంపొందించ గలిగినదని అయన చెప్పారు.

తైవాన్ నుంచి వచ్చిన కొంత సారస్వతాన్ని కిష్టమ్స్‌శాఖ అధికారులు దాచివేసినట్టుకూడా అయన ఆరోపించారు.

శ్రీభగత్ సమాధానమిస్తూ, శాసన నిబంధనల సమీక్షించి తైవాన్ నుంచి శాస్త్రీయ సాంకేతిక గ్రంథాలు దేశంలోకి దిగుమతి కావడానికి అనుమతించ బడుతుందని హామీ ఇచ్చారు.

అయితే ఇతరదేశాలతో ఇండియా సంబంధాలకు దెబ్బ కలిగించే సారస్వతాన్ని కస్టమ్స్ అధికారులు తనిఖీచేసి నిలిపివేస్తారని అయన చెప్పారు.

## సంపదచట్టం సవరణ బిల్లు

### రాజ్యసభలో అసంపూర్తి చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 —సంపదపన్ను చట్టం నిబంధనలను, ఆదాయపన్ను చట్టం నిబంధనల ప్రాతిపదికపై కట్టుబాట్టం చేయడానికి ఉద్దేశించిన సంపదపన్ను చట్టం సవరణ బిల్లుపై రాజ్యసభ నేడు అసంపూర్తిగా చర్చ జరిపింది.

ఈ బిల్లును లోకసభ ఈ వరకే ఆమోదించింది.

ఈ బిల్లుపై చర్చలో పాల్గొన్నవారిలో చాలమంది దీనిని సమర్థించారు.

కాని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ దయాభాయపటేల్ మాత్రం దీనిని విమర్శిస్తూ. ఇది కమ్యూనిస్టు దృక్పథంతో కూడిన చర్యఅని అన్నారు.

వ్యక్తి అయినా తాను ప్రకటించిన సంపద మొత్తం, అధికారులు అంచనా వేసిన దానికంటె నూటికి 80 వంతులకు తక్కువగా వున్నపక్షంలో, అటువంటి వ్యక్తులపై జరిమానా విధించవచ్చునన్న నిబంధనను క్రమాత్రం కొందరసభ్యులు వ్యతిరేకించారు.

ఈ చర్య చాల తీవ్రమైనదని, ప్రభుత్వానికి విస్తృతాధికారాలు ఇవ్వడమని వారు పేర్కొన్నారు.

## మైథిలీ శరణ్ గుప్తకు రాజ్యసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—కడచిన శనివారంనాడు మరణించిన సుప్రసిద్ధ హిందీ కవి మైథిలీశరణ్ గుప్తకు రాజ్యసభ నేడు జోహార్లు అర్పించింది.

ఈ సందర్భంలో రాజ్యసభ వైస్ ఛైర్మన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడుగా మైథిలీశరణ్‌గుప్తా సభను ఉత్తేజపరచేవారని అన్నారు.

శ్రీ మైథిలీశరణ్‌గుప్త నృత్యార్థం సభ్యులందరు లేచినిలబడి ఒక నిమిషం నిశ్శబ్దమౌనం పాటించారు.

## అధికార కార్యక్రమాలకు హిందీ వినియోగం

### కేంద్రం విధానానికి ముఖ్యమంత్రుల హర్షం

న్యూఢిల్లీ డిసెంబర్ 13—

హిందీ భాషేతర ప్రాంతాలు మార్పుకు సిద్ధపడేవరకు ఇంగ్లీషును తొలగించకుండా అధికార ప్రయోజనాలకు హిందీని ప్రవేశపెట్టాలన్న కేంద్రం విధానంపట్ల నే డిక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సభ హర్షం వ్యక్తంచేసింది.

సాంకేతిక, పరిపాలన, న్యాయశాస్త్ర సంబంధమైన పదాలు దేశమంతటా సాధ్యమయినంత వరకు ఒకే విధంగా వుండేటట్టు చూడాలని ఈ సమావేశం పేర్కొన్నది.

ఈ విషయంలో సమన్వయం పెంపొందించడానికి ఇంకా కృషిచేయాలని అంగీకరించబడింది.

హిందీని అధికార భాషగా అమోదించిన రాష్ట్రాలు 1965 జనవరి 26 వ తేదీ నుంచి తమమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు హిందీని వినియోగించాలని ముఖ్యమంత్రులు అంగీకరించారు

హిందీభాషేతర రాష్ట్రాలలో సంప్రదింపులు జరిపే సందర్భంలో ఇంగ్లీషును కొనసాగించాలని, అనలు సమాచారం హిందీలో వున్నట్టయితే దానికి ఇంగ్లీషు అనువాదాన్ని జతచేసే పంపాలని కూడా వారు అంగీకరించారు

కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షతన నేడు సమావేశమైన ముఖ్యమంత్రులు పరిశీలించిన సమస్యలలో వచ్చే జనవరి 26వ తేదీనుంచి అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టే సమస్య ఒకటి.

కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా న్యాయ శాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, హోం వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ జె. ఎల్. హాథీ కూడా ఈ సభకు హాజరైనారు.

హిందీ మాట్లాడే రాష్ట్రాలలో బిల్లులు,చట్టాలను రూపొందించడానికి అప్పుడే హిందీని వినియోగిస్తున్న విషయం ఈ మహాసభ గుర్తించింది.

ప్రభుత్వ శాసనాలకు అధికారపూర్వకమైన హిందీ గ్రంథాలను రూపొందించడానికి అయా రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికార భాషా సంఘం ప్రతినిధులతో సంయుక్త సంఘాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

ఈ కార్యక్రమం వివరాలు రూపొందించడానికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ ప్రభుత్వ ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా వీరు అంగీకరించారు.

1965 సెప్టెంబర్‌నుంచి కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అఖిల భారత సర్వీసులకు నిర్వహించే పరీక్షలకు హిందీని ప్రత్యామ్నాయ భాషగా ప్రవేశపెట్టడానికి తీసుకొన్న నిర్ణయాన్ని పురస్కరించుకొని ఇంత వరకు తీసుకొన్న నిర్ణయాలను గురించి సభవారికి తెలియజేయడం జరిగింది.

1965 జనవరి 26 వ తేదీ నుంచి అన్ని ముఖ్యమయిన సర్క్యులర్లు, ఉత్తర్వులు హిందీలోను, ఇంగ్లీషులోను కూడా జారీచేయబడగలవని హోం మంత్రి శ్రీ నందా తెలియజేశారు.

గెజెట్ ప్రకటనలు కూడా సాధారణంగా రెండు భాషలలోను ప్రకటింపబడతాయి.

హిందీని అధికార భాషగా అమోదించిన రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి హిందీని విరివిగా ఉపయోగిస్తారు.

ప్రస్తుతంలో వలెనే ఇతర రాష్ట్రాలలో ఇంగ్లీషులోనే ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగిస్తారు.

గత ఏడాదిలో పార్లమెంటు అమోదించిన అధికార భాషల చట్టం నిబంధనలను పురస్కరించుకొని కేంద్రంలో కాని, ఇతర రాష్ట్రాలలో కాని ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇంగ్లీషును వినియోగించడంలో ఎట్టి నిషేధం వుండదు.

హిందీ భాషేతర రాష్ట్రాలుకూడా వివిధ స్థాయిలలో హిందీ భాషాజ్ఞానాన్ని పొందవలసినవిగా పరిపాలనా నిబ్బందిని ప్రోత్సహించాలని, పాఠశాలలలో, కళాశాలలలో హిందీ బోధనకు ప్రస్తుతం వున్న ఏర్పాట్లను పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని కూడా అంగీకరించారు.

హిందీభాషేతర రాష్ట్రాలలో హిందీ ప్రచారాల పథకాలకు అయ్యేఖర్చును పూర్తిగా కేంద్రమే భరిస్తుందని శ్రీ చాగ్లా తెలిపారు.

ప్రస్తుత సంవత్సరంలో హిందీ భాషా ప్రచారానికి అదనపు నిధులను అప్పుడే కేటాయించడం జరిగిందని, నిధుల కొరత కారణంగా పథకాలనిలు పుదలకు అనుమతించ బడరని శ్రీ నందా తెలిపారు.

గత సంవత్సరంనుంచి హిందీయేతర రాష్ట్రాలలో హిందీభాష ప్రచారానికి 20 లక్షల రూపాయలుమంజూరు చేయగా, ఈ ఏడాది కోటి రూపాయలు కేటాయించినట్టు సభ వారికి తెలియజేయబడింది.

## ఇండో—సింహళం ఒప్పందం

### అమలు విషయమై చర్చలకు శ్రీ భండారు కొలంబో రాక

కొలంబో, డిసెంబర్ 14— సింహళ రాష్ట్రీయుల సమస్యపై ఇటీవల ఇండియా, సింహళ దేశాల మధ్య కుదిరిన ఒప్పందం అమలుకు కార్యక్రమాన్ని రూపొందించడానికి, సంయుక్త యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపే నిమిత్తం ఇండియా కామన్వెల్తు శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. భండారే నే డిక్కడకు వచ్చారు.

అయనతోపాటు భారత విదేశాంగ శాఖలో న్యాయవిభాగం డైరెక్టర్ శ్రీ కె. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల సేకరణ సూపరింటెండెంట్, శ్రీ చంద్రశేఖర్‌కూడా ఇక్కడకు వచ్చారు.

వారు రేపు ఉదయం 9-30 గంటలకు సింహళం ఉద్యోగులతో చర్చలు ప్రారంభిస్తారు.

ఈ చర్చలు వారంరోజులపాటు జరగగలవని అనుకొంటున్నారు.

ఈ సంభాషణలలో పాల్గొనే నిమిత్తం న్యూఢిల్లీలోని సింహళం హైకమిషనర్ శ్రీ అమరసింఘే ఈవరకే ఇక్కడకు వచ్చారు.

## యాటంబాంబు ఉత్పత్తి సమస్య

### చైనాను ఇండియా అనుసరించబోదని శ్రీ బి. కె. నెహ్రూ వివరణ

న్యూయార్క్, డిసెంబర్ 14—చైతిక ప్రాతిపదికపై ఇండియా, చైనాను అనుసరించి యాటంబాంబు ప్రయోగించబోదని, అయితే మరి పెక్కు రాజ్యాలు అణ్వస్త్ర రంగ లో ప్రవేశించినట్టయితే ఇండియాకూడా ఆ విధంగా చేయడం సంభవించవచ్చునని అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె నెహ్రూ నిన్న చెప్పారు.

శ్రీ బి. కె. నెహ్రూ ఇక్కడ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ, ఇండియాకు న్యూక్లియర్ కలదని, యాటంబాంబు తయారు చేయడం తెలిసిన సాంకేతిక నిబ్బంది కలదని యాటంబాంబు ఉత్పత్తి చేయడం తెలిసిన కొద్ది దేశాలలో ఇండియా ఒకటని అన్నారు.

ఇండియా ప్రస్తుత రక్షణబడ్జెట్‌లో పోల్చినట్టయితే యాటంబాంబుకు అయ్యేఖర్చు అంత ఎక్కువగాదని భారతీయుల అంచనా వల్ల తేలినట్టు అయన చెప్పారు.

అయితే యాటంబాంబు ఉత్పత్తి చేయరాదనే ఇండియా నిశ్చయించుకున్నదని, అణ్వస్త్ర నిరాయుధీకరణను వాంఛించే, మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూలాన కన్న భారతదేశం తనకు తానుగా యాటంబాంబు ఉత్పత్తి చేయబోదని అయన విశదీకరించారు.

కాని పెక్కు రాజ్యాలు అణ్వస్త్రరంగంలో ప్రవేశించినట్టయితే, మనం కూడా ప్రవేశించవచ్చునని అయన చెప్పారు.

## జబల్పూరులో చలిగాలులు

జబల్పూరు, డిసెంబర్ 14— జబల్పూరులో మూడు రోజులుగా చలిగాలులు వీస్తున్నాయి.

కనీసపు ఉష్ణోగ్రత 7 సెంటిగ్రేడ్ డిగ్రీలకు పడిపోయింది.

## "జవహర్ జ్యోతి"

ఇంఫాల్, డిసెంబర్ 14—"జవహర్ జ్యోతి" పేరున్న కోహిమానుంచి ఇక్కడకు వచ్చిన సందర్భంలో మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కొయిరాంగ్‌సింగ్, రాష్ట్రకాంగ్రెసు నాయకులు ఘనస్వాగత మిచ్చారు.

జవహర్ జ్యోతిని నగరంలోని ప్రధాన వీధులలో ఊరేగించారు. ఈ ఊరేగింపులో మణిపూర్ రైఫిల్స్ దళానికి చెందిన వాద్యబృందం పాల్గొన్నది. అనంతరం గాంధి మైదాన్‌లో బహిరంగ సభ జరిగింది.

## ప్రాజెక్టుల సత్వర నిర్మాణంలో జాప్యం

### విదేశ మారకద్రవ్యం ఇబ్బందులు కారణమని శ్రీ ఎ. సి. వివరణ

కర్నూలు, డిసెంబర్ 14— ప్రాజెక్టుల నిర్మాణాన్ని సత్వరంగా పూర్తిచేయడానికి, విదేశమారకద్రవ్య నేకరణలో ఇబ్బందుల వల్ల అంతరాయం ఏర్పడుతున్నదని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం అనంతపురం విదేశమారక ద

# వ్యష్టి కుటుంబాలే....

(3 వ పేజీ తరువాయి)

విషయం కొడుకుల మనస్తత్వాలపై ఆధారపడి ఉంటుంది. అబ్బాయిగారి బుద్ధి సక్రమంగా ఉన్నంతవరకు తమ ఎంత దూరంలో ఉన్నా తల్లిదండ్రుల క్షేమసమాచారాలు తెలుసుకుంటూ అవసరమైన డబ్బు పంపుతుంటాడు. లేదా, అతని బుద్ధి కొంచం గాడి తప్పిందంటే అతను సమష్టిగా వున్నా, వ్యష్టిగా వున్నా, తల్లిదండ్రులకు తీరని దుఃఖం కలిగించినవాడే అవుతాడు.

ఉమ్మడిగా ఉంటూ అన్యోన్యంగా ఉండడమనేది కష్టమే. ఎందువలన కష్టం? పూర్వం ఉండే వారు కాదా అనవచ్చు. పైన చెప్పినట్లు పూర్వం రోజులకు, ఇప్పటి రోజులకు పోల్చి చూసుకుంటే అప్పీ మీకే అర్థమవుతవి. (సమష్టి) కుటుంబంలోని సభ్యులు దగ్గర దగ్గర పది మంది ఉంటారు కొడళ్ళతో సహా. పదిమంది మనస్తత్వాలు పదిరకాలుగా వుంటవి. వీరందరితో సరిపెట్టుకొని వుండడం కష్టమే కదా! పూర్వం ఉమ్మడి కుటుంబాలు ఏడిపోవడం అనేది చాలా నీచమైన పనిగా తలచేవారు. నిజమే. అప్పటి పరిస్థితులకది చెడే. కాని ఇప్పుడు సమష్టిగా వుండడం కష్టంగా వుంది. ఒకరిపై ఒకరికి ఈర్ష్యా, అసూయలతో పైకి కలసిఉన్నాం అనే పేరుతో సమష్టి కుటుంబంగా ఉండేకంటే హాయిగా విడిపోవడం ఉత్తమం. వేర్వేరు కాపురాలే అనేకులకు దోహదకారులు. దూరంగా ఎవరి బ్రతుకు వారు బ్రతుకుతూవుంటేనే ఒకరి మీద ఒకరికి మమతలు, చుట్టరికాలు పెరుగుతవి. ఎప్పుడో ఆరు నెలలకో, సంవత్సరానికో ఒకసారి కలుసుకున్న అత్తాకోడళ్ళుకాని, తోటి కోడళ్లుగాని ఎంతో ఆప్యాయంగా ఉంటారు, అదే ఒకేచోటవుండే వారైతే ఎడమొఖం పెడమొగంగా ఉంటారు

## "వ్యష్టి కుటుంబాలే శ్రేయస్కరం"

పూర్వం మనదేశంలో సమష్టి కుటుంబాలు ప్రబలంగా ఉండేవి. అప్పటి రోజులలో మన భరతఖండంలో ఇప్పుడున్నంతగా విద్యావ్యాప్తి చెందలేదు, ఇప్పటికన్నా అప్పుడు ఉద్యోగాలు చేసేవాళ్ళుకూడ తక్కువే కుటుంబాలని ఉద్యోగాలు చేసేవాళ్ళు కొద్దిమంది ఉండేవారు. చాలామందికు ఎవరి కులవృత్తి వారు చేసుకొనేవారు, పొలాలున్న వాళ్లవ్యవసాయం చేసుకునేవారు ఇందువలని ఆ కుటుంబాలకు జీవనాధారంకోసం పరొకచోటుకు వెళ్ళవలసిన అగత్యం ఉండేదికాదు. అందుచే తండ్రికొడుకులు సమష్టిగానే ఉండి, వారి వృత్తి వారు చేసుకొనేవారు.

క్రమేణా మన దేశంలో చదువుకొనే వారి సంఖ్య పెరిగింది. కులవృత్తికన్న చదువుల మీద అందరకూ వ్యామోహం ఎక్కువయింది ఈ చదువులు, ఉద్యోగాలు ఎక్కువయిన కొద్దీ సొంత ఊరు నుంచి, తల్లిదండ్రులు, అన్నదమ్ముల నుంచి విడిగా పోవలసిన అవసరం ఏర్పడింది. ఈ విధంగా పూర్వం సమష్టిగా ఉండే కుటుంబాలు వ్యష్టి కుటుంబాలుగా చీలిపోవలసి వస్తున్నది.

సమష్టి కుటుంబాలలో ఒకవిధంగా దాస్యతలోనిస్తుందనే చెప్పాలి. ఎక్కువగా ఈ కుటుంబాలలో అత్తా కోడళ్ళ మధ్య, తోటి కోడళ్ళు అడపడుచుల మధ్య అధికంగా కీచులాటలు కనిపిస్తూ ఉంటాయి. తల్లి అవస్థ చూచుకొని అడపడుచు తన పెత్తనం వెళ్ళబోయ చూస్తుంది. కూతుళ్ళను వెనకవేసుకొని వచ్చి కోడళ్ళను హీనంగా చూస్తుంది ఆ అత్తగారు. దానితో అత్తా కోడళ్ళ అడపడుచులమధ్య తగవులు ప్రారంభమవుతాయి, ఇవి మగవాళ్ళదాక వెళ్ళి అన్నదమ్ముల మధ్య కలతలు ఐయిదేరి చివికి గిరివాన అవుతుంది. దానితో ఆ గృహంలో శాంతి కరువవుతుంది. కష్టసుఖాలకు ఒకరి కొకరు అడుకొనే సంగతి ఎలాగున్నా కాని ముందర ఆ ఇంట్లో అశాంతి తాండవిస్తుంది. మన పూర్వుల జీవన పుటలు కనుక తిరగవేస్తే ఇటువంటి సంఘటనలు మన కెన్నో ప్రస్తుటమౌతాయి. పూర్వకాలం ఎందుకు ఇప్పటికి కోడళ్ళను బాధపెట్టే అత్తలు, అత్తలను సాధించే కోడళ్ళు ఎంత మంది లేరు?

వ్యష్టి కుటుంబాలవల్ల బంధుత్వాలు, ప్రేమానురాగాలు సడలిపోతాయి అనడానికి వీలులేదు. అన్నదమ్ములు ఒకరి కొకరు దూరంగా ఉండడం వల్ల వారిలో ఒకళ్ళనొకళ్ళు చూసుకోవలెనన్న ఆకాంక్ష అధికంగా ఉంటుంది. ఆ విధంగానే వారి భార్యలకు కూడా పది రోజులపాటు పలుగురు కలిసి ఉంటె బాగుండు అనిపిస్తుంది ఈ విధి కాపురాలవల్ల అన్నదమ్ముల మధ్య, వారి స్త్రీలతుల మధ్య ఉండే ప్రేమానురాగాలు విచ్ఛిన్నమంగా ఉంటాయి. ఏ పేదాదికో రెండు సంవత్సరాలకో కలుసుకొన్నా కాని ఆ నాలుగు రోజులు ఉల్లాసంగా గడవ గలుగుతారు. సంస్కారవంతులైన కుమారులైతే సమష్టి కుటుంబాలైనా, వ్యష్టి కుటుంబాలైనా కాని తల్లి దండ్రులకు పెద్దలనంలో వారి కిష్టమయినంలో పాలు పంచుకోగలరు.

ఉమ్మడి కుటుంబాలలో కొన్ని లోట్లు అగుపించినప్పటికి కొన్ని లాభములు కూడ కలవు. విదవవారికి, దిక్కులేని వారికి, ముసలివారికి ఈ సమష్టి కుటుంబాలలో రక్షణ కలుగుతుంది. బలమత్యమే మహాబలం అనే నానుడి ప్రకారం సమష్టి కుటుంబాలవల్ల ఆర్థికంగా ఎంతో లాభం కలదు, ఇందువల్ల ఇంటి ఖర్చులు ఎన్నో కలిసివస్తాయి. వ్యష్టి కుటుంబానికయ్యే ఖర్చులో ఒకటి రెండు వంతుల ఖర్చు ఉమ్మడి కుటుంబాలుగా ఉండుటవల్ల తగ్గుతుంది. పొలాల విషయంలో కూడ ఉమ్మడిసేద్యం చేయడంవల్ల వ్యవసాయ ఖర్చులు సగానికి సగం కలిసివస్తాయి. మన దేశంలో ప్రస్తుతం చాలామంది జనం తిండికి కటకట లాడిపోతున్నది. ఈ తడుణంలో ఆహారోత్పత్తిని పెంపొందించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. జపాన్ వరిసాగు పద్ధతులవల్ల మనం ఈ ఉత్పత్తిని సాధించగలం. సమష్టి కుటుంబాలు విరికలగుటచే ఒక్కొక్క హక్కుదారుకు వచ్చే కుంట, అరకుంట నేలల మీద అధికవ్యయ ప్రయాసలతో కూడుకొనిన సాంకేతిక పద్ధతులతో సాగుబడిచేయుట చాలా క్లిష్టతరమైన కార్యము మన ప్రభుత్వం సహకార సేద్యమే ప్రవేశపెట్టవలచుకొన్నప్పుడు ఉమ్మడి కుటుంబాలలో సహకారం లేకపోవుట శోచనీయమైన విషయం.

సమష్టి కుటుంబాలలో ఒక యింటిపెద్ద అని ఉండి అయన ఆజ్ఞానుసారం ఇంటి వ్యక్తు లందరూ ప్రవరిస్తూ ఉంటారు. ఇందు మూలంగా ఆ ఇంటిలోని పిన్న వయస్కులకు వినయం, విస్వార్థం, ఓర్పు, క్రమశిక్షణ, త్యాగనిరతి వంటి సుగుణములు అలవడగల అవకాశమున్నది.

కాని దీనివల్ల సమాజం శ్రేయస్సు దృష్ట్యా యువకులకు కొద్ది నష్టంకూడ కలవడుతుంది. ఎంతసేపు ఇంకొకరి ఆదుపాజ్ఞలలో ఉండడం అలవడిన వారగుటచే వారికి మనోవికాశంఅయ్యేందుకు అవకాశంఉండదు. వారు వ్యక్తిగతంగా, ధైర్యంగా సాహసించి ఏ పని చేయుటకు ముందంజవేయలేరు. పాశ్చాత్య దేశాలలో వ్యక్తిగత జీవితానికే ఎక్కువగా ప్రాముఖ్యం యిస్తారు. అందుచే వారు ఎటువంటిక్లిష్టతరకార్యమునైనను సరే ధైర్యంగా దూరవచేయగలరు. శాస్త్ర విజ్ఞానం, నాగరికత మొదలగు విషయములలో ఒక దేశంకన్న ఒక దేశం పడగు పంథాలోవున్న ఈ రోజులలో కాలానికి ఎదురీదడం సరిహాసమే కాగలదు.

—బి. ఎస్. తాయారు

## 'కాలాన్నిబట్టి నడచుకోవాలి'

పూర్వం ఎక్కువగా సమష్టి కుటుంబాలు ఉండి, గృహయజమాని కడుసమర్థతతో గృహ బాధ్యత నిర్వహించెదివారు. కాని రోజులుమారాయి, మనుషులు మారారు. యెవరికివారే స్వార్థపరులు. ఇటువంటి సందర్భంలో సమష్టి కుటుంబాలు పనిచేయవు. ఎవరికివారే స్వతంత్ర జీవితం గడుపుట మంచిదని నా అభిప్రాయం. నేడు సమష్టి కుటుంబాలు విడిపోవుటకు వరకట్నాలు కొంత కారణమంటాను. ఎందుచేత ఈ రోజుల్లో అత్తగారు కోపపడినదా ఊరుకోరు, అత్తగారిమీద లేనిపోని కొండిగాలు జెప్పి నేను తెచ్చిన కట్నము చాలు మనం వేరే కాపురం పెట్టుకుందామంటారు. అంతటితో కుటుంబ సమష్టితత్వంపోయి అల్లరల్లో దిగవలసి వస్తుంది.

పక్షి పిల్లలు రెక్కలు రాగానే ఆహార సంపాదనకు పోతాయి. అదే విధంగా వివాహం చేసిన వెంటనే, కొడ్డోగొప్పో యిచ్చి వేరువరచుట మంచిది. సమష్టి కుటుంబాలు కేవలం ఒక్కర్తకులకు మాత్రమే ఉపయోగము, ఉద్యోగులకైన ఉమ్మడి గొడ్డు పుచ్చి చచ్చినట్టుగా ఉంటుంది. నేడు సమష్టి కుటుంబాలు నూటికి వక్కటున్నదేమో. ఉన్నప్పటికి నోరున్న వారిదే ఆ గృహంలో స్వాతంత్ర్యం. తతిమావారికి స్వాతంత్ర్యం లభించదు. అత్త మామలు కూడా నోరున్న కోడలను చూచి మూలన కూర్చొనవలసిందే. కుటుంబ చాకిరీ నంతా అమాయకులది; సుఖము అనుభవించేది నోరున్నవారు.

మరికొన్ని సమష్టి కుటుంబాలలో పెద్దన్న గారు కుటుంబనిర్వహణ గావిస్తాడు. తమ్ములు చిన్నతనంచే కొద్ది రోజులు వూరుకొని అన్నయ్యా! మాది మాకు పంచిపెట్టమని అన్నయ్యాగా అడిగితే పంచిపెడతా నంటూ కాలం గడుపుతూ అల్లుళ్ళను, తోటి అడపడుచులను సమర్థించిన తరువాత భాగం పంచిపెడతాడు, సోదరులకు అన్యాయం చేశామనే అభిప్రాయం కూడా కలుగదు అవసరంకు రక్తస్పర్శ పంచుకున్న సోదరులు అడ్డుపడతారుగాని, అల్లుళ్ళు, అనుచరులు వస్తారా? ఇటువంటి వారి వల్లనే సంఘంలో అవినీతి ప్రబల మవుతున్నది తండ్రి నడకలోనే కుమారుడు నడుస్తాడు కాబట్టి ఇటువంటి సమష్టి కుటుంబాలు అభివృద్ధిలోకి రావడానికి అవకాశం లేదు.

అసలు సమష్టి కుటుంబం అంటే ఏమిటి? ఎందుకు సమష్టిగా ఉండాలి. సమష్టి కుటుంబాలలోని వారందరూ ఒకే గ్రాటి పై నిలబడుతూ గృహ యజమానిని అనుసరించాలి గృహ యజమాని వీరిని అనుసరించి ఎట్టి పరస్పర భేదాలు సమష్టి కుటుంబంలో రావీయకుండా ఉండి అందరూ కలసి మెలసి వుండేట్టు కృషిచేయాలి.

ఈ విధంగా వున్నానాడే సమష్టి కుటుంబం మన గలుగుతుంది. సమష్టి కుటుంబముగా వుండుటకు పూర్వులు ఇష్టపడేవారు. కాని విజ్ఞానం పెరిగే కొలది ఎవరికి వారే స్వయంపోషకు లవుతున్నారు. తల్లిదండ్రుల తల బరువు కూడ తగ్గిపోతుంది. తల్లిదండ్రుల మీద ఎట్టి ద్వేషం ఉండదు. సమష్టి కుటుంబాలు పేరుచేసిన రోజున కాలపరిమితిని బట్టి సమష్టి కుటుంబాలు పనికిరావు.

— కుమారి కె. కృష్ణ

## మిస్. నౌరతున్నిసా

హైదరాబాద్, డిసెంబర్ 14.నిజాం దరాబాద్ కళాశాల బోటనీ అధ్యాపకురాలు మిస్. నౌరతున్నిసా ఉస్మానియా డాక్టరేట్ డిగ్రీకి అర్హత పొందినట్టు ప్రకటించారు.

కాకినాడలోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ క్వార్టర్స్‌లో కొత్తగా నిర్మించిన భవనానికి మూడవ దళాధిపతి సతీమణి శ్రీమతి రత్నా నాగిరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

# కొచ్చెర్లకోటవద్ద గుండ్లకమ్మపై ఆనకట్ట

## మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) మార్కాపురం, డిసెంబర్ 14—

గుండ్లకమ్మ నదిపై దర్శి తాలూకా కొచ్చెర్లకోట గ్రామ సమీపంలో నిర్మించిన ఆనకట్టకు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకం 11 లక్షల ఎనిమిదివేల రూపాయల వ్యయంతో అందనా వేయబడినది. ఆనకట్ట కుడివైపున తొమ్మిదిమైళ్ళ ఒక పర్లాంగు పొడవున కాలువ త్రవ్వడానికి సంకల్పించారు. దానితో ఈ పథకంకింద మరి 884 ఎకరాల ఆయకట్టుకు నీటి వసతి కలుగుతుంది. ఆ పథకం పూర్తిఅయ్యే సరికి మొత్తం ఆయకట్టు 1814 ఎకరాలు అవుతుంది.

కొత్తగా నెలకొల్పే కాల్వద్వారా గంగుల చెరువు, నాగులచెరువు, కొత్తచెరువు, సైదుపచెరువు, కొండప్పచెరువు, లక్షీపురం చెరువు మొదలయిన వాటికి నీరు సరవరా అవుతుంది. ఈ కొత్త పథకంకింద 907 టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతుంది.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడకు వచ్చినపుడు శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి (చీఫ్ ఇంజనీర్), పి. సి. కృష్ణారావు (సూపరింటెండింగ్ ఇంటనీర్, అనంతపురం), ఎ. జగన్మోహనరావు (సూపరింటెండింగ్ ఇంజనీర్, నెల్లూరు) బి. సత్యనారాయణ (ఇన్‌వెస్టిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, గుంటూరు), కె. వి. శివారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. వి. సుబ్బారాయుడు, పి, నారాయణప్ప, డి, కృష్ణమూర్తిరావు, గారలు, నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్, శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి. అనంతపురం పరిషత్ చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి, కర్నూలు పరిషత్ చైర్మన్ శ్రీ విజయభాస్కర రెడ్డి, కావన సభ్యులు కందుల ఓబులరెడ్డి, అనం సంజీవరెడ్డి, డి, వి, రమణారెడ్డి ప్రభృతులు స్వాగతం చెయ్యగా.

చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఎన్. రెడ్డి నిపేదిక చదివారు, ప్రాజెక్టు స్థలం వద్ద శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి మంత్రిని పుష్పమాలలతో కృతజ్ఞతా చేశారు. అతిథుల గౌరవార్థం విందు చేశారు.

## నేతాజీ జయంతి

### విజయవాడలో జరపడానికి శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పాటు

విజయవాడ, డిసెంబర్ 14 — వచ్చే జనవరి 23, 24, 25, 26 తేదీలతో నేతాజీ సుభాస్ చంద్రబోస్ జన్మదినోత్సవం వైభవోపేతంగా జరపడానికి ఆహ్వానసంఘాన్ని ఎన్నుకొనే నిమిత్తం 13 వ తేదీ సాయంత్రం ఇక్కడ విజయవాడ సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతన పుర ప్రముఖుల సమావేశం జరిగింది.

ఆంధ్రరత్న భవనంలోని భావనారాయణ హాలులో జరిగిన ఈ సమావేశానికి పెక్కుమంది కాంగ్రెసు కార్యకర్తలు, పుర ప్రముఖులు హాజరైనారు. నేతాజీ జయంత్యుత్సవాలను ప్రారంభించడానికి కేంద్ర ఇరిగేషన్ కాళ్ళ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, కేంద్ర రక్షణ శాఖ ఉపమంత్రి కర్నల్ డి.ఎస్. రాజు గార్లను ఆహ్వానించ డానికి నిర్ణయించబడింది.

శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు షేక్ వందు సాహెబ్, మల్లెల శ్రీరామమూర్తి, చెన్నుపాటి శేషగిరిరావు, పైనేని రాఘవరావు, బట్టంకి బుల్లబ్బాయి, కార్యదర్శులుగా శ్రీయుతులు నరేంద్ర వెంకట సుబ్బయ్య, ఓరుగంటి చక్రపాణి, కోశాధికారిగా శ్రీ వెలగా వెంకటప్పయ్య, మరి 25 మంది సభ్యులతో ఒక ఆహ్వాన సంఘం ఎన్నుకోబడింది.

అస్సాం రాష్ట్రంలో కలరావల్ల అక్టోబర్‌ల నవంబర్ నెలలో మొత్తం 455 మంది మృతిచెందినట్టు సిల్చార్ వార్త.

## చట్టబద్ధమైన విధానాలతోనే జప్తు

### చేయాలని బందరు తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, డిసెంబర్ 14 — కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయ భవనంలో బందరు తాలూకా గ్రామోద్యోగీయ సంఘ సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు శ్రీ మోపిదేవి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన నవన తేదీన జరిగింది. "స్థానికాధికారులను వంచినప్పుడు ఆ త్రిమాసాలు తమకు చేరిపట్టుగాని, ఏ చర్య లు తీసుకొన్నదీ ఈ సంఘానికి తెలపడంలేదు. ప్రభుత్వంచే ఆమోదింపబడిన ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగీయ సంఘ అనుబంధ సంస్థ అయిన ఈ సంఘాన్ని గుర్తించడంగాని, గౌరవించడం గాని జరగడంలేదు. పైదర్యలు సమంజసమైనవి కావని అభిప్రాయపడి వివరాలు స్థానిక సంఘానికి తెలువవలసినదిగా అధికారులనుకోరుతూ, తీర్మానించారు.

తాలూకాలో గ్రామోద్యోగులపై క్రిమినల్ చర్యలు జరిపినందుకు తమ పూర్తి నిరసన తెలుపుతూ, కేసులను ఉపసంహరించుకోవలసినదిగాను, స్థానికాధికారులకు, గ్రామోద్యోగులకు మధ్య సమన్వితత్వం పెరుగునట్టు కృషి చేయవలసినదిగా కోరారు.

గ్రామోద్యోగులు శిస్తు వసూలు విషయంలో సాధ్యమైనంతవరకు సామరస్య పద్ధతినే పూర్తి బాధ్యతతో మెలగాలని, జప్తు చేయవలసివచ్చిన పూర్తిగా చట్టబద్ధమైన విధానాలతో జప్తుచేయవలెనని తీర్మానించారు.

## విజయవాడనుంచి హైదరాబాద్‌కు "పెరుగు" ఎగుమతి

### నిలుపుదల చేయాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 14— క్వుత్రీ గూడాలో ఒక గృహాన్ని మానవులు అహారంగా వినియోగించడానికి పనికిరాని పెరుగును నిల్వచేసి, విక్రయించడానికి వీలుగా "ప్యాకిరీగా" మార్చిన దానిని లింగంపల్లి మండలి కాంగ్రెసువారు మొన్నకనుగొన్నారు.

మండలి కాంగ్రెసు సభ్యులు. అధ్యక్షుడు శ్రీ హుస్సేన్ అన్సారీ, తుప్పుపట్టిన రెండు వందల టిన్నులలో వున్న 300 కిలోల "పెరుగు"ను పట్టుకొని, దానిని పారబోసినారు.

పెరుగు నమూనాను పరీక్షలనకు ప్రభుత్వం లెబొరేటరీకి పంపిస్తున్నారు. ఆ ప్రాంతం అసిస్టెంట్ మునిసిపల్ ఆరోగ్య అధికారి ఆ గృహానికి వెళ్ళి పెరుగును పరీక్షించారు. మానవులు వాడడానికి ఆ పెరుగు పనికిరాదనే అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

విజయవాడ నుంచి హైదరాబాద్‌కు పనికిమాలిన పెరుగును లారీల ద్వారా తీసుకువచ్చి, దానిని అధిక ధరకు చిల్లర వర్తకులకు, వినియోగదారులకు విక్రయించే వ్యాపారం జరుగుతోందని శ్రీ హుస్సేన్ అన్నారు.

విజయవాడనుంచి ఈ రకం పెరుగు ఎగుమతిని వెంటనే నిలుపుదల చేయవలసిన దిగ ముఖ్యమంత్రిని కోరినట్టు ఆయన వెల్లడించాడు. జంటనగరాలలోని పౌరులు పెరుగు కొనుగోలు విషయంలో కడు జాగరూకతతో వుండాలని ఆయన హెచ్చరించారు.

## ఏలూరులో అరాచక శక్తుల విజృంభణ

### ఏక్షణాన ఏమి జరుగుతుందోనని పౌరుల భీతాహం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, డిసెంబర్ 14—ఏలూరులో గత వారం పది రోజులుగా విజృంభించిన సంఘవ్యతిరేక శక్తుల వల్ల భయానక పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో, ఏ దుర్వార్త వినవలసివస్తుందోనని పౌరులు తల్లడిలిపోతున్నారు.

ఒక స్థానిక వ్యాపారిని దారిగాచి ముసుగు కప్పి సుమారు నాలుగువేల రూపాయలు దోచుకొని దుండగులు కారులో పారిపోయిన సంగతి "ఆంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే.

ఇదిలా వుండగా రోజు రోజుకు కొత్త వార్తలు చేరుతున్నాయి. ఒక హోటల్ యజమాని కొడుకును దాచివేసి, సొమ్ము ఇవ్వకపోతే నీలిడ్డను నరికి వేస్తాము అని బెదరించి తండ్రి నుంచి డబ్బు గుంజి కొడుకును వదిలినట్టు ఒక వార్త. పట్టణంలో అక్కడక్కడ జరిగిన దొంగతనాలు అనేకం తెలియవస్తున్నాయి.కొన్ని గోడలపై హెచ్చరికలు వ్రాయబడినట్టు కూడా చూసినవారు చెబుతున్నారు. నరసింహారావు పేటలో ఒకరాత్రి కట్టుబట్టంగా "గాడ్రేజ్" బీరువాతో గూటిలో పెట్టబడిన తొమ్మిది లెగారెన్స్ కోళ్ళను దప్పుడు కాకుండా చాకచక్యంగా ఎత్తుకుపోయారు. ఇందుకు దొంగలు గ్యాస్, ద్రావకంవంటివి ఉపయోగించి వుండాలని అనుకొంటున్నారు. పోలీసు రిపోర్టు ఇచ్చారు.

### భార్యాభర్తలకు మత్తుమందు

వీరు జరుపుతున్న దొంగతనాల తీరు చూస్తుంటే ప్రతిదీ ముందే తగు కట్టుదిట్టమైన ప్లాన్ ప్రకారం అమలుజరుపుకున్నట్టు బోధపడుతుంది. ఉదాహరణకు తూర్పు వీధిలో శ్రీ మానేపల్లి సూర్యనారాయణ అనే వారి ఇంట వేసిన తలుపులు వేసినట్టు వుండగానే అర్ధరాత్రి దొంగలు ప్రవేశించడం జరిగింది. నిద్రిస్తున్న భార్యాభర్తలలో భార్య కాళ్ళుచేతులు కట్టివేసి మత్తు మందిచ్చి ఎన్నో వేల రూపాయల కిమ్మతు గల వస్తువులను మూటకట్టుకొంటూ ఉండగా మత్తు విడిపోయిన భార్య ప్రక్కన వున్న భర్తను కట్టివున్న చేతులతో పొడిచి లేపింది. దొంగను చూసి ఇద్దరు పెట్టెవాగువుకేకలకు బెదరి దొంగ వస్తువులను అక్కడే వదలి పారిపోయాడు. ఆ రాత్రి శ్రీ సూర్యనారాయణ పోలీసులకు రిపోర్టు ఇచ్చారు.

### అర్ధరాత్రి రాళ్ళ వర్షం

కీర్తిశేషులు దుగ్గిరాల రాజశేఖరరావు గృహంపై కొన్నాళ్ళుగా ప్రతిరాత్రి కొంతసేపు రాళ్ళ వర్షంకురస్తున్నట్టు తెలియవచ్చింది. పోలీసు కాపలావుంచినా ఈరాళ్ళవర్షానికికారకులెవరో బయట పడలేకపోవడం, పగటి తేలాత్రి తాను ఫారిన్ ఎటర్డ్ వెటర్నరీ ఆఫీసరనని చెప్పి ప్రభుత్వంచే కోళ్ళ ఫారాలకు సహాయ మిప్పిస్తానని మోసపుచ్చు ప్రయత్నించిన "రాజన్"అనే మద్రాసు వ్యక్తిని స్థానిక లాడ్జింగ్‌లో పోలీసులు అరెస్టు చేసిన విషయం పాఠకులకు విదితమే.

### హోటల్ దగ్ధం

అయితే, అన్నిటి కంటే బాగా నిర్భీతిగా జరిగిన దారణోదంతం 11 వ తేదీ రాత్రి సుమారు 12 గంటలవేళ జరిగింది. జి.ఎన్.టి రోడ్‌లో డైమండ్ పార్కుఎదుటగల "రవీంద్రా కేఫ్ నెం. 2" హోటల్ అగ్నికి ఆహుతి చేయబడింది. ఎవరో దుండగులు పైకెక్కి కప్పుమీద పెట్రోల్‌పోసి నిప్పు అంటించారని విశ్వసించబడుతున్నది. అలాకాక మరేవిధంగాను ఇట్టిదారుణం జరగడానికి అవకాశం లేదని భావిస్తున్నారు. నష్టం సుమారు ఆరువేల రూపాయలు ఉంటుందని అందనా.

### ఇంకా జరుగనున్నవా?

ఈ దోపిడీలు, దొంగతనాలు, బ్లాక్ మెయిలింగ్; గృహదహనాలు ఇంతటితో ఆగవని ఇవి మరింత తీవ్రతరం అయ్యేటట్టు భావించబడుతున్నది. ఇది అదనుగా తీసుకొని అన్నిరకాల సంఘ వ్యతిరేకశక్తులు మరింత విజృంభించ గలవని పట్టణప్రజలు భయోత్పాతానికి గురవుతున్నారు. తూర్పు వీధివెంట కొన్ని చోట్ల రాత్రి వీధిగుంటలు దాటితే జనం బయటకు రావడానికే భయపడుతున్నారు.

పట్టణప్రజల ధన, ప్రాణాలకు, శాంతికి కోరదగు రక్షణ కల్పించడం పోలీసుదిగా ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# "దేశంలో ఆహారం కొరత నిజంగా లేదు"

## స్వలాభపరులే దానిని సృష్టిస్తున్నారని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వివరణ

### మధ్యపెన్నారు దక్షిణపు కాల్వకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అనంతపురం, డిసెంబర్ 14—

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారం కొరత నిజానికి లేదని, అయితే స్వలాభపరులు ధాన్యాన్ని దాచివేసి క్లిష్ట స్థితిని కల్పిస్తున్నారని పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వక్కాణించారు.

అనంతపురానికి 26 మైళ్ళ దూరంలో పెదకిచెర్ల గ్రామం వద్ద నిర్మించబడుతున్న మధ్యపెన్నారు ప్రాజెక్టు దక్షిణపు కాలువకు శ్రీ సుబ్బారెడ్డి 11వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ. టి. మల్లారెడ్డి నివేదికను చదువుతూ ఇంకా కోటి 50 లక్షల రూపాయలు కాంక్షన్ చేస్తే 1966 జూన్ నెలనాటికి ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కాగలదన్నారు.

శ్రీ టి. రామచంద్రారెడ్డి శ్రీ సుబ్బారెడ్డిగారిని పరిచయంచేస్తూ, జెమాలతో బాధపడుతున్న ఈ జిల్లావాసులకు ఈ ప్రాజెక్టు ఎంతో లాభదాయకమన్నారు. దానికి కృషి చేసిన శ్రీ సుబ్బారెడ్డి అభినందనీయులని ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా బ్యాంకి కార్యదర్శి శ్రీ దత్తాత్రేయులు మాట్లాడుతూ, 'ఈ ప్రాజెక్టుకింద భూములు సాగుచేసుకొనడానికి, బాగుచేసుకొనడానికి భూమి తనఖా బ్యాంకిపై అప్పులు ఇచ్చే ఏర్పాటు చేసింది. మెట్టభూములకు ఎకరాకు రూ. 300, పల్లపుభూములకు రూ. 400 లు ఇచ్చేఏర్పాటు చేశాము కాని భూమి తనఖా బ్యాంకినుంచి డబ్బుతెచ్చుకోవలెనంటే సామాన్యులకుసాధ్యమయ్యే పనికాదు, నెలల చర్యంతం జరుగుతుందని రైతులు విరుత్సాహపడే అవకాశం వున్నది. అలస్యం జరుగకుండా ఆపు లేక ఏరు వారాల లోపలనే అప్పు పొందడానికి వీలున్నది." అని, దానిని రైతులు వినియోగించుకోవా లన్నారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ప్రారంభోత్సవాలు చేయడానికి చాలా సంతోషంగా వుంటుంది. కాని పునాదిరాళ్ళు వేయాలంటేనే చాలా దుఃఖపడవలసి వస్తుంది. వేసిన పునాదిరాళ్ళు చాలా చోట్ల శిథిలావస్థలో వున్నాయి. మన స్నేహితులు ప్రజలకు అశ కొల్పడానికి పునాదిరాళ్ళు వేయిస్తూ వుంటారు. అది మంచిది కాదు. కాంక్షన్ చేసిన స్కీమ్‌లను మాత్రమే అమలుపరచేటట్టుచూడవలసిన బాధ్యత వున్నది

"ప్రభుత్వం మంచి ఉత్తర్వులు వేస్తే ప్రజల వద్దకు పోయేటప్పటికి అవినీతిగారిపోతున్నవి. బావుల సబ్సిడీలకు రు. 750/- లు ఇస్తున్నాము.అది చాలదని మరొక రు1,200లు ఇస్తున్నాము. కాని ఎవరికి ముఖ్యంగా అందవలెనో వారికి చేరడంలేదు.

"కేంద్ర ప్రభుత్వం మనది మిగులు రాష్ట్రం అంటున్నది. నిజమే, మనది మిగులు రాష్ట్రమే. కాని ఇటు మైసూరు రాష్ట్రానికి, అటు బొంబాయి, ఒరిస్సా రాష్ట్రాలకు డొంగతనంగా చేరవేస్తే అది లెక్కలోకిరాదు. సర్కిల్ల వద్దతివల్ల లెక్క కట్టి మిగులు తేల్చి తెమ్మని అంటున్నారు. దొంగ చేరవేతను ఒక్క పోలీసులు, ప్రభుత్వం మాత్రమే నడ్డుకోలేదు. ప్రజల తోడ్పాటు కూడ అవసరం. ఈ ఆహార సమస్యను ప్రతిపక్షాలవారు రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారు.ప్రజలను రెచ్చగొడుతున్నారు."

సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఏ.ఆర్. గోపాలకృష్ణారెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీ టి. హనుమంతరావు, కాలువల ఇన్‌ఛార్జి శ్రీ ఎ. జి. రఘోత్తమరావు, లోకలైజేషన్ ఇంజనీ

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

నోటిఫికేషన్ విద్యాశాఖ

## నోటిఫికేషన్

I (ఎ) మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లలో టెక్నీషియన్లుగా పనిచేస్తున్న వారి నుంచి, రాష్ట్రంలోని ఆంధ్ర మరియు తెలంగాణా ప్రాంతాలలో వున్న ఈ దిగువ పాలిటెక్నిక్‌లలో, నాలుగేండ్ల పార్ట్‌టైమ్ డిప్లొమా కోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశానికి, నివాసం, విద్య, సాంకేతిక మరియు తదితర అర్హతలను సంతృప్తిపరచే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఆంధ్ర ప్రాంతం

(1) ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ.

(2) గవర్నమెంటు పాలిటెక్నిక్ విజయవాడ.

తెలంగాణా ప్రాంతం

(1) గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్.

(బి) రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతం నివాసులయిన అభ్యర్థులు, ఆంధ్రప్రాంతంలో వున్న సంస్థలలో మాత్రమే ప్రవేశానికి దరఖాస్తు చేయడానికి అర్హులు. అదే విధంగా. ఇందుకు వ్యతిరేకంగా కొన్ని కేసుల విషయంలో ప్రత్యేకంగా చేయబడిన నిబంధనల సందర్భంలో మినహా, రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతం నివాసులయిన అభ్యర్థుల ఆ ప్రాంతంలో వున్న సంస్థలో మాత్రమే ప్రవేశానికి దరఖాస్తు చేయడానికి అర్హులు.

(సి) ఆంధ్ర ప్రాంతానికి చెంది, తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల కుమారులు మరియు కుమార్తెలు, మరియు 1.11.1956 తరువాత తెలంగాణా ప్రాంతానికి తరలివెళ్ళి, అప్పటి నుంచి అక్కడ స్థిరనివాసమున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన అనధికారుల కుమారులు మరియు కుమార్తెలు కూడా, గవర్నమెంట్ పాలిటెక్నిక్, హైదరాబాద్‌లో ప్రవేశానికి అర్హులు. వారు, తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇతర అభ్యర్థులతోపాటు జనరల్ పోటీలో పాల్గొనాలి.

తెలంగాణా ప్రాంతానికిచెందిన అటువంటి అభ్యర్థులు, ఈ బయటి ప్రవేశాలవున్న గవర్నమెంట్ పాలిటెక్నిక్, హైదరాబాద్‌లో ప్రవేశాన్ని పొందగలిగితే, వారు సెలక్షన్‌లో ఇంకెట్టి ఆటంకం లేకుండా విజయవాడ లేదా కాకినాడ పాలిటెక్నిక్‌లో ప్రవేశం పొందడానికి అర్హులు.

II అర్హతలు

(i) నేటివిటీ: ఆంధ్రప్రదేశ్ నివాసులయిన అభ్యర్థులు మాత్రమే, ఇంజనీరింగ్‌లో పార్ట్‌టైమ్ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేయడానికి అర్హులు. ఆంధ్ర ప్రాంతం నివాసులమని చెప్పే అభ్యర్థులు, తమ నివాసాన్ని నిరూపించడానికి, తాలూకా తహసీల్దారుచే అందుకై నిర్ణీతమయిన నమూనాలో జారీచేయబడిన నేటివిటీ సర్టిఫికెట్‌ను సమర్పించాలి. తెలంగాణా ప్రాంతానికి చెందిన అభ్యర్థులు అధికారులచే జారీచేయబడిన డొమిసైల్ సర్టిఫికెట్లు (ముల్కీ సర్టిఫికెట్లు) మరియు ఆయా జిల్లాలకుచెందినఎం.ఆర్.ఎ. లేదా ఎం.ఎల్.సి. చే సంతకం చేయబడిన నేటివిటీ సర్టిఫికెట్ సమర్పించాలి.

(ii) ప్రవేశానికి వయస్సు మరియు అర్హతలు: వయస్సు నిర్ణయించలేదు. ఒక కిషీస్థాయి నైపుణ్యంతో, యదార్థంగా ఇంజనీరింగ్ పనిలో నిమగ్నమయిన అభ్యర్థులు (దరఖాస్తు పత్రంతోపాటు సమయ మరియు అనుభవం వివరించే సర్టిఫికెట్ ఒరిజినల్ సమర్పించాలి) మరియు తగినంత సాధారణ విద్యాస్థాయికలిగివున్నవారుప్రవేశానికి దరఖాస్తు చేయడానికి అర్హులు. అయితే, మేథమెటిక్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీలలో ప్రవేశ పరీక్ష, మరియు మౌఖిక పరీక్ష కూడా నిర్వహించడం ద్వారా ఎన్నిక చేయబడును.

(iii) ఇతర అర్హతలు మామూలుగా వుంటే, పై కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేయడానికి బాలికా అభ్యర్థినులుకూడా అర్హులు.

III దరఖాస్తులు

నిర్ణీత దరఖాస్తు పత్రాలు ఆయా పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్స్ వద్దనుంచి పొందవచ్చును. దరఖాస్తు పత్రం ధర 50 పైసలు ప్రిన్సిపాల్ ఆఫీసు కౌంటర్ వద్ద నగదులో చెల్లించాలి. లేదా దరఖాస్తుపత్రం ఏ ప్రిన్సిపాల్ నుంచి పొందగోరుతారో వారికిచెల్లించువిధంగా క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ పంపాలి. దరఖాస్తుపత్రం కోసం పంపే ప్రతి అభ్యర్థనతోపాటు, 25 పైసల విలువగల పోస్టల్ బిళ్ళలు అంటించిన "9×"4 సైజు కల స్వీయ చిరునామా గల కవరు జతపరచాలి.

IV రుసుము

ఏ విధమయిన ట్యూషన్ ఫీజు వసూలు చేయడు. ఎన్నిక చేయబడిన అభ్యర్థులలో కొద్దిమందికి నెలకు రు. 20/. విలువగల ఉపకారవేతనాలు, విద్యా సంవత్సరంలో 12 నెలలు చెల్లే విధంగా యివ్వబడును.

V ప్రవేశ పరీక్ష

ఎన్నిక చేయడానికి ఆయా పాలిటెక్నికల్‌లో, ఈ దిగువ పేర్కొన్న తేదీలలో, ఆ పట్టణాలకు ఎదురుగా తెలిపిన వేళలో పరీక్ష జరుగును.

| | |
|---|---|
| మేథమెటిక్స్ (అర్థ మెటిక్స్, అల్జీబ్రా మరియు జామెట్రీ) | 7.1.1965 ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు |
| ఫిజిక్స్ (హీట్‌లైట్, ఎలక్ట్రిసిటీ & మాగ్నటిజం) | 8.1.1965 ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు |
| కెమిస్ట్రీ (నాన్ మెటల్స్ & మెటల్స్) | 9.1.1965 ఉదయం 9గంటల నుంచి 11.30 వరకు |

ప్రవేశ కార్డులు అందే విద్యార్థులు ప్రవేశ పరీక్షకు కూర్చొనడానికి అర్హులు.

VI సెలక్షన్‌లు

ప్రవేశ పరీక్షలో ప్రతి సబ్జెక్టులోను 30% మార్కులకు తక్కువ కాకుండా పొందిన అభ్యర్థులు, ప్రతిభ ప్రాతిపదికపై సీట్ల పోటీకి అర్హులు. ప్రవేశ పరీక్షానంతరం ఆయా పాలిటెక్నికల్‌లో మౌఖిక పరీక్ష నిర్వహించబడును. వాటి తేదీలను ఆయా ప్రిన్సిపాల్స్ అభ్యర్థులకు తెలియజేయుదురు.

VII ఆయా ప్రిన్సిపాల్స్ దరఖాస్తు పత్రాలు స్వీకరించే గడువు 28.12.1964 వ తేదీ వరకు వున్నది. నిర్ణీత పత్రంపైగాక ఇతర పత్రాలపై దరఖాస్తులు మరియు గడువు తేదీ దాటిన తరువాత అందేటటువంటి మరియు అసంపూర్తిగా వున్న దరఖాస్తులు త్రోసివేయబడును.

డైరెక్టర్,
సాంకేతిక విద్యాశాఖ,
హైదర్‌గూడా,
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

## సాంఘిక న్యాయం సంస్థాపన కృషి

### మేధావులకు ఇండియా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— సాంఘిక న్యాయం సంస్థాపనకు పవిత్రమైన ఉద్యమంలో మేధావులు, సాంఘిక సంస్కర్తలు పాల్గొనాలని ఇండియా ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్ర గడ్కర్ అభ్యర్థించారు.

లక్ష్యం నిద్దించేంతవరకు విశ్రమించవలదని ఆయన డాక్టర్ అంబేద్కర్ మెమోరియల్ ప్రథమ ప్రవచనం చేస్తూ అన్నారు.

ఇక్కడ అంబేద్కర్ సాంఘిక అధ్యయన సంస్థకుకూడ ఆయన ప్రారంభోత్సవం చేశారు.

అభ్యుదయకర భావాలను వ్యాపింపజేయడం ఈ సంస్థ లక్ష్యమని. ఈ సంస్థ డాక్టర్ అంబేద్కర్‌కు సముచితమైన స్మృతి చిహ్నం అని అన్నారు. సభకు డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు.

రాయపూరునుంచి తెరకెక్కు డిసెంబర్ 13 వ తేదీన ఒక వెయ్యి టన్నుల విద్యుత్తు రవాణా చేసినట్టు తెలియవచ్చింది.

మొన్న న్యూఢిల్లీలో సర్దార్ పటేల్ స్మారకోపన్యాసాలకు డాక్టర్ వి. రాఘవన్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

## రెండు చైనాల వాదం

### లేవనెత్తేతలంపు ఇండియాకు లేదని భారత ప్రభుత్వం స్పష్టీకరణ

### పెకింగ్ ఆరోపణ భారతదేశంపై దుష్ప్రచారంకోసం ఉద్దేశించినదని ఖండన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

రెండు చైనాల వాదాన్ని బలపరచడానికి ఇండియా పథకాన్ని పన్నుతున్నదని, చైనా చేసిన ఆరోపణ పూర్తిగా తప్పని, పైగా అది ఇండియాపై దుష్ప్రచారం చేయడానికి ఉద్దేశించిన ఆరోపణ అని భారత ప్రభుత్వం స్పష్టీకరించింది.

ఇండియాపై పైవిధంగా ఆరోపిస్తూ చైనా గత నవంబర్ 14 వ తేదీన పంపిన నిరసన లేఖను భారత ప్రభుత్వం తిరస్కరించింది.

భారత ప్రభుత్వం సమాధానంగా పంపిన లేఖలో క్రింది విధంగా పేర్కొన్నది:

"ఇది పూర్తిగా తప్పుడు ఆరోపణ అక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వాన్ని పునరుద్ధరించాలన్న ప్రతిపాదనను 1950 నుంచి ఇండియా బలపరుస్తున్న వాస్తవాన్ని పెకింగ్ ప్రభుత్వం గుర్తించలేకపోతున్నదని ఈ ఆరోపణ తెలుపుతున్నది."

గత నవంబర్ 14 వ తేదీన చైనా పంపిన లేఖ, దీనికి భారత ప్రభుత్వం సమాధానంగా తిరిగి పంపిన లేఖల ప్రతులను నేడు లోకసభ ముందుంచారు.

చైనా లేఖలో ఇంకా క్రింది విధంగా ఆరోపించబడింది:

"గత అక్టోబర్ పదవ తేదీన ఇండియాలో చియాంగ్‌కై-షేక్ (తైవాన్) అనుకూల మతాకు చెందినవారు కలకత్తా, బొంబాయి, కాలింపాంగ్, డార్జిలింగ్, అల్మాయ్ గురిలలో చైనా జాతీయ దినోత్సవాలను జరిపారు. పైగా ఈ సభలలో ప్రజా చైనాపై అనేక అభాండాలు కూడా వేశారు.

"ఇట్టి సభలు జరగడం గర్హనీయం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కావని ఆశిస్తున్నాము. ఇండియాలో వున్న చియాంగ్‌కై-షేక్ మతాను భారత ప్రభుత్వం సమర్థిస్తున్నది."

చైనాతో ఇండియా ఇప్పటికీ దౌత్య సంబంధాలను కొనసాగిస్తున్నప్పటికీ, ఈ రెండు దేశాల మధ్య గల సంబంధాలు మరింతగా బలహీనపడడానికి ఇండియా దోహదం చేస్తున్నదని చైనా ప్రభుత్వం తన లేఖలో ఆరోపించింది.

## "సంఘర్షణలకు అనుమతించబోమని ప్రకటించాలి"

### అణ్వస్త్రరాజ్యాలకు ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి

అలహాబాద్, డిసెంబర్ 14— ప్రపంచంలో ఏ ప్రాంతం లోను సంఘర్షణలకు అనుమతించబోమని అణ్వస్త్రరాజ్యాలు ప్రకటించాలని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు 30 మైళ్ళ దూరంలోవున్న కందియాలో ఒకబహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రపంచ శాంతి కోసం ఒకవైపున కృషి జరుగుతుండగా మరొకవైపున సంఘర్షణ ప్రమాదం ప్రబలుతున్నదని ఆయన అన్నారు.

ఇట్టి పరిస్థితులలో అణ్వస్త్ర రాజ్యాలు ప్రపంచంలో ఏ ప్రాంతంలోను సంఘర్షణలకు అనుమతించబోమని ప్రకటించడ అవసరమని ఆయన చెప్పారు.

ఇండియా శాంతి మార్గాన్ని ఎన్నుకొన్నదని, దీన్ని క్రమక్రమంగా అందరూ అమోదించగలరని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. ప్రపంచం ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల పురోభివృద్ధికి శాంతి అవసరమని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

ప్రపంచంలో ఎక్కడ సంఘర్షణ చెలరేగినా అక్కడ అభివృద్ధి కుంటువడగలదని ఆయన చెప్పారు.

సంపూర్ణ నిరాయుధీకరణ జరగాలని ఇండియా కోరుతున్నదని ఆయన చెప్పారు.

## అణ్వస్త్రపరీక్షలు

### జరపడం మానవ హక్కులను ఉల్లంఘించడమేనని శ్రీ జి. ఎస్. పఠక్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—అణ్వస్త్ర పరీక్షలు జరపడమంటే మానవ హక్కులను ఉల్లంఘించడమే కాగలదని ప్రసిద్ధ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు అయిన శ్రీ జి. ఎస్. పఠక్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇక్కడి అంతర్జాతీయ న్యాయశాస్త్ర భారతీయ మండలివారు ఏర్పాటుచేసిన సదస్సులో "శాంతియుత సహజీవనం, అంతర్జాతీయ న్యాయ శాస్త్రం" అనే అంశంపై వ్రాసిన వ్యాసాన్ని తడువుతూ శ్రీ పఠక్ పై విధంగా పేర్కొన్నారు.

ఏ దేశంలో అణ్వస్త్ర పరీక్షలు జరిగినా దానివల్ల ఇతర దేశాల ప్రజల ఆరోగ్యంకూడా దెబ్బతింటుందన్న విషయం అందరికి తెలుసునని, అణ్వాయుధాల వినియోగం, వాటిపై పరీక్షలు జరపడంవల్ల బాధలు వేసినప్పుడు కలిగేటటువంటి ఫలితాలు సంభవిస్తున్నవని. ఈ చర్యలను లోగడకూడా మానవాళిపట్ల ఘోరమైన నేరాలుగా పరిగణించారని శ్రీ పఠక్ వివరించారు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor Naria Venkateswara Rao

## దేశంలో జనరల్ ఎన్నికల వ్యయం

### క్రమక్రమేణా తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఇండియాలో జనరల్ ఎన్నికలకు అవుతున్నవ్యయం క్రమేణా తగ్గుతున్నట్టు రాష్ట్రాలు పంపిన తుది నివేదికలవల్ల వెల్లడైనది.

మొదటి జనరల్ ఎన్నికలకు రు 10, 45, 47, 099 లు ఖర్చుకాగా 1962లో జరిగిన ఎన్నికలకు రు. 5, 29, 28, 210లు వ్యయమైనది. 1957 జనరల్ ఎన్నికలకు 5,90,21,786 రూపాయలు వ్యయమైనది.

ఓటింగ్‌లో పాల్గొనాలన్న అభిలాష పెరుగుతున్నదని మణిపూర్‌లోని ఖాంగ్‌కాప్ పోలింగ్ కేంద్రంలో అందరూ ఓటింగ్‌లో పాల్గొన్నారని గత జనవరి ఎన్నికల సమీక్షలో వెల్లడైనది.

అధిక సంఖ్యాకులు ఓటింగ్‌లో పాల్గొన్న అసెంబ్లీ నియోజకవర్గం కంచీపురం (మద్రాసు) కాగా తక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొన్న నియోజకవర్గం భాట్‌గాన్ (మధ్యప్రదేశ్).

కాంచీపురంలో నూటికి 98.18 వంతులు మంది ఓటు చేయగా, భాట్‌గాన్ నియోజకవర్గంలో 12.17 శాతం పాల్గొన్నారు.

పార్లమెంటరీ నియోజక వర్గాలలో నాగపట్టణం (మద్రాసు) నియోజక వర్గంలో నూటికి 80.66 వంతులుమంది ఓటువేయగా, భాంజనగర్ (ఒరిస్సా)లో 12.04 శాతం మంది మాత్రమే ఓటు చేశారు.

## జనరల్ ఇన్సూరెన్స్ నిర్వహణ

### సహకార సంఘాల ఏర్పాటుకు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—ప్రతి రాష్ట్రానికి కనీసం ఒకటైనా అనుమతిపొందిన సహకార బీమా సంఘం వుండాలని "జనరల్ ఇన్సూరెన్స్ సహకార సంఘాల" ఏర్పాటు సమస్యను గురించి పరిశీలనకు కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన పరిశీలక బృందం సిఫార్సు చేసింది.

ప్రస్తుతం మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, బీహార్‌లలో ఇన్సూరెన్స్ సహకార సంఘాలు నిర్వహింప బడుతున్నవి.

మూడవ ప్రణాళిక ముగిసేలోగా గుజరాత్, మైసూర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో రాష్ట్రస్థాయిని భారీ సంఘాలు నెలకొల్పాలని ఈ పరిశీలక బృందం సూచించింది.

రాష్ట్రస్థాయి ఇన్సూరెన్స్ సంఘాలకు జాతీయ సమాఖ్య ఏర్పాటు చేయాలని జీవితబీమాసంస్థకు ఈ సమాఖ్యలో సభ్యత్వం ఇవ్వాలని కూడ మరొక సూచన చేయబడింది.

## ఆహార ధాన్యాల వర్తకులపై చర్యలు

### బీహార్ ముఖ్యమంత్రి వివరణ

పాట్నా, డిసెంబర్ 14—ఆహారధాన్యాల కంట్రోల్ నిబంధనలను ఉల్లంఘించినవారికి బీహార్‌లో 25 మందిని విచారించి నున్నారని ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ వెల్లడించారు.

ఇటీవల జారీచేసిన ఆర్డినెన్స్ కింద తైకొన్న చర్యల దృష్ట్యా వీరి విచారణ జరిగుతుంది.

ఈ సంవత్సరం అక్టోబర్ నెలాఖరుకు దేశంలో మొత్తం 10,870 మందికి ఆహారధాన్యాల కంట్రోల్ నిబంధనలను ఉల్లంఘించినందుకు శిక్షలు విధించినట్లు ముఖ్యమంత్రుల సభలో వెల్లడించారని ఆయన తెలిపారు.

దేశం మొత్తంమీద 3,30 000 క్వింటాల్స్ ఆహారధాన్యాల దొంగనిల్వలను ఐయటికి తీశారు.

ఢిల్లీలోని 3,500 మంది వర్తకులను ప్రాసిక్యూట్ చేశారు.

## క్రీడాభిరామం

## ఉపాధ్యాయులకు బాడ్మింటన్ పోటీలు

### చాట్రగడ్డలో జరపడానికి సన్నాహాలు

చాట్రగడ్డ, డిసెంబర్ 14 — ఎస్. వి. ఎస్. ఎ. హైస్కూల్, చాట్రగడ్డ టీచర్స్ స్పోర్ట్స్ క్లబ్ అధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయులకు జనవరి 11 వ తేదీ నుంచి డబుల్స్ బాడ్మింటన్ పోటీలు జరుపబడతాయని. ఈపోటీలలో పాఠశాలలలోని ఉపాధ్యాయేతరులు కూడా పాల్గొనవచ్చునని, ఒక్కొక్కపాఠశాల నుంచి ఎన్నిటీములైన రావచ్చునని, టీములు ప్రవేశ రుసుం అయిదు రూపాయలని, భోజనం వసతి సౌకర్యాలు ఉచితంగా కలిగించబడునని. పోటీలలో పాల్గొనదలచినవారు ఈనెల 30 తేదీ లోగా "కార్యదర్శి, ఎస్.వి. ఎస్. ఎ. హైస్కూల్ స్పోర్ట్స్‌క్లబ్ చాట్రగడ్డ(పోస్టు) రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా," చిరునామాకు వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చునని కార్యదర్శి శ్రీ మంటా కృష్ణారావు తెలియజేస్తున్నారు.

## ఆకునూరులో విద్యార్థుల ఆటల పోటీలు

### పశ్చిమ కృష్ణాజిల్లా సెకండరీ స్కూల్స్ క్రీడాసంఘంచే విజయవంతంగా నిర్వహణ

ఆకునూరు, డిసెంబర్ 14— పశ్చిమ కృష్ణాజిల్లా సెకండరీ స్కూల్ స్పోర్ట్స్ అసోసియేషన్‌వారు ఆకునూరు కేంద్రంలో అటపాటల పోటీలు ఇటీవల జరిపారు. చివరిరోజు సాయంత్రం బహుమతి ప్రదానోత్సవ బహిరంగ సభ జరిగింది.

సభకు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. పశ్చిమ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి, సంఘాధ్యక్షులు శ్రీ ఓ. తిమోతి అతిథులకు, ప్రేక్షకులకు స్వాగతం పలికారు. గుంటూరు రీజినల్ డిప్యూటి డైరెక్టర్ శ్రీమతి ఎన్. సీతారామమ్మ సభను ప్రారంభించారు. ఉయ్యూరు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దరోతి ఇటింపని బహుమతులిచ్చారు. వ్యాయామ కళా ప్రదర్శనలు శ్రీ దండమూడి రాజగోపాల్ బృందంచే జరుపబడినాయి.

## హైదరాబాద్‌లో బ్యాడ్మింటన్ పోటీలు

### సన్నాహాలపై ఢిల్లీలో మంత్రి శ్రీ అప్పారావు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు గౌరవార్థం ఆంధ్ర క్రీడా మండలి సభ్యుడు శ్రీ కె. వి. గోపాలరత్నం నిన్న ఇక్కడ విందు చేశారు. విందుకు ప్రముఖ పత్రికా రచయితలు, కేంద్ర సాంఘిక భద్రతాశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు హాజరయ్యారు.

ఈ సందర్భంలో పత్రికల వారితో ఇష్టాగోష్ఠిగా శ్రీ అప్పారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అగ్రశ్రేణికి చెందిన క్రీడాకారులతో టెన్నిస్‌లు మరియు క్రికెట్ సంఘటనలు వరిశీలనలో వున్నదని, ఈ విషయ లో కొన్ని దరఖాస్తులు కూడా అందినవని, కేంద్రంతో సంప్రదించి దానిని అమలుజరప సంకల్పించామని అన్నారు.

హైదరాబాద్‌లో త్వరలో ప్రపంచ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నవని ఆయన వెల్లడించారు.

ఈ నెల 11వ తేదీన మద్రాసులోని రాయపురం పేటలో మున్సిపల్ ఆఫీసుముందు సత్యాగ్రహాన్ని జరిపిన 21 మంది రిపబ్లిక్ పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసినట్టు మద్రాసు వార్త.

## గాంధీజి హంతకుని వర్ధంతి సంఘటన

### మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు నిరసన

నాగపూర్, డిసెంబర్ 14— మహాత్మా గాంధిని హత్యచేసిన నాథూరామ్ గాడ్సే వర్ధంతిని పూనాలో ఇటీవల జరపడం గర్హనీయమని. ఈ వర్ధంతి జరిపినవారి సంకుచిత, అభివృద్ధి నిరోధకభావాలు వెల్లడవుతున్నవని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో ఖండించింది.

ఇటువంటి సంకుచిత ధోరణులను అరికట్టడానికి రాజకీయ రంగంలోను, సంఘంలోను గల అభ్యుదయ కాముకులు తీవ్ర కృషి చేయాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్ ప్రవేశపెట్టిన తీర్మానం అమోదించబడింది.

పూనాలో జరిగిన ఈ వర్ధంతి పట్ల విరసన తెలుపుతూ మహారాష్ట్రలో పలు చోట్ల శాంతియుతంగా ప్రదర్శనలు జరిగినందుకు సమావేశం హర్షం ప్రకటించింది.

## ధరవరలు

విజయవాడ, డిసెంబర్ 14—

| | | |
|---|---|---|
| **కొబ్బరికాయలు [1000]** | | |
| విజయవాడలో కొత్తవి | | 190.00 |
| పాతవి | | 280.00 |
| రాజమండ్రిలో కొత్తవి | | 180.00 |
| పాతవి | | 255.00 |
| అమలాపురంలో కొత్తవి | | 180.00 |
| పాతవి | | 245.00 |
| పాలకొల్లులో కొత్తవి | | 180.00 |
| పాతవి | | 255.00 |
| **బులియన్ మార్కెట్** | | |
| వెండి 1 కిలో గ్రాం | | 253.00 |
| .. 10 గ్రాం | | 2.60 |
| **ధాన్యం ధరలు** | | |
| అక్కుల్లు | 75 కిలో గ్రాం | 29.13 |
| నంబర్లు | (కిచిడి) | 33.37 |
| బంగారుతీగెలు | | 33.37 |
| **బియ్యం ధరలు** | | |
| నంబర్లు (కిచిడి) | 100 కిలో గ్రాం | 72.00 |
| అక్కుల్లు | | 64.01 |
| బంగారుతీగెలు | | 72.00 |
| **అపరాలు** | | |
| కందులు | 100 కిలో గ్రాం | 96.00 |
| మినుములు | | 69.00 |
| పెసలు | | 36.00 |
| శనగలు | | 135.86 |
| వేరుశనగకాయ | | 86.95 |
| వేరుశనగపప్పు | | 125.00 |
| వేరుశనగగానె | | 255.00 |

ఒకే ఒక
సారిడన్
'రోష్'
నొప్పిని పోగొట్టును,
నీరసాన్ని పోగొట్టును,
నవోత్సాహమును కలిగించును
ఒకే సారిడన్ బిళ్ళ చాలును
ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు
'రోష్' తయారు
ఎథికల్ రిసెర్చ్ లాబొరేటరీస్ లిమిటెడ్



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

హాయిగా! ఉల్లాసంగా! ఆరోగ్యంగా! వుంటారు లైఫ్‌బాయ్‌తో స్నానమాచరించండి. లైఫ్‌బాయ్ మురికిరోగం క్రిమినంతా కడిగివేస్తుంది. మిమ్ములను శుభ్రంగా...హాయిగా...ఆరోగ్యంగా, వుంచుతుంది! అంతేగాక, లైఫ్‌బాయ్ ప్రైగల కొత్త రాగిరసపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు కాంతివంతమైన కొత్త ఆకారం గలది. మీ కోసమే విశ్వసించండి. లైఫ్‌బాయ్ కొనుటకు వేరే కారణాలు!

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్